


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162






ఎడిటర్: మహేష్ యాదవ్ | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 280 | ఆదివారం 18 - 10 -2026 | పేజీలు : 12 | వెల-3

Published From : KURNOOL circulated at Nandyal Alluri SitharamaRaju,Anakapalli,Anantapur,Annamayya,Bapatla,Chittoor, Konaseema,East Godavari,Eluru,Guntur,Kakinada,Krishna,,NTR, Palnadu,Parvathipuram Manyam,Prakasam,Nellore,Sri Sathya Sai,Srikakulam,Tirupati,Visakhapatnam,Vizianagaram,West Godavari, YSR Kadapa,Hyderabad,Ranga Reddy,Medchal-Malkajgiri,Warangal,Hanamkonda,Nizamabad,Karimnagar, Khammam,


# పూల పండుగకు ఘనమైన ముగింపు



**ఆటపాటలతో పల్లెల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు**

**కొత్త కోడళ్లు, అల్లుళ్ల రాకతో కుటుంబాల్లో ఆనందాల వెల్లువ**

**ప్రతి ఇంటా సిరిసంపదలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షలు**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిసింది. తొమ్మిది రోజులపాటు పూల పరిమళాలు, జానపద గీతాలు, ఆడపడుచుల ఆటపాటలతో సందడిగా సాగిన ఈ పూల పండుగ చివరి రోజున పల్లెలు పండుగ శోభను సంతరించు కున్నాయి. పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు చేరి పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో సంబరాలు చేసుకున్నారు. ఆడపడుచుల సందడి, ఆటపాటలతో పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆడపడుచుల రాకతోఇళ్లలో ఆనందాల సందడి



## కోల్‌కతా తొక్కిసలాట ఘటన..

## బాధితులను పరామర్శించిన అమిత్ షా..

- కోల్‌కతా దుర్గా పూజ మండపంలో తొక్కిసలాటలో 19 మంది మృతి, 25 మందికి గాయాలు
- క్షతగాత్రులను పరామర్శించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఎం సువేందు అధికారి
- నిర్వాహకులు సహా ఏడుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు
- ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు ఆదేశం

వివరాలు 2లో



## పండగ పూట ఛార్జీల బాదుడు..

## ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

- పండగ స్పెషల్ బస్సుల ఛార్జీల పెంపుపై హరీశ్ రావు విమర్శలు
- సాధారణ బస్సులనే స్పెషల్స్‌గా నడుపుతూ అధిక ఛార్జీలు వసూలు
- స్పెషల్ బస్సులపై 50 శాతం సర్ఛార్జి మాత్రమేనంటున్న టీజీఎస్ఆర్టీసీ

బతుకమ్మ, దసరా పండగల వేళ తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ ఛార్జీలు పెంచి ప్రజలపై తీవ్ర భారం మోపుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు.



మిగతా 2లో

## ప్రజాస్వామ్యంపై మీరు నీతులు చెప్పడమా?

- జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు
- 2020 స్థానిక ఎన్నికల్లో జరిగిన దాడులకు జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్
- నిమ్మగడ్డ రమేశ్ కుమార్ పదవీకాలం తగ్గింపు ఆర్డినెన్స్‌ను గుర్తు చేసిన మంత్రి
- బెదిరింపుల వల్లే నాడు ఎన్నికలను బహిష్కరించాల్సి వచ్చిందని వెల్లడి
- ఎన్నికల హింసపై నిష్పాక్షిక విచారణ జరిపిస్తామని హామీ

వివరాలు 2లో



# పులివెందులలో హైటెన్షన్..

## ఎంపీ అవినాశ్ రెడ్డి నివాసం వద్ద భారీగా పోలీసుల మోహరింపు





- వైసీపీ కార్యాలయం వద్ద ముళ్ల కంచె ఏర్పాటు
- కడపలో మాజీ మంత్రి అంజాద్ బాషా సహా పలువురి గృహనిర్బంధం
- పల్నాడు జిల్లాలో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హౌస్ అరెస్ట్
- మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల నేపథ్యంలో పోలీసుల చర్యలు

మిగతా 2లో

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ చివరి రోజు కావడంతో కడప జిల్లా పులివెందులలో ఆదివారం ఉదయం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అవినాశ్ రెడ్డి ఇంటితో పాటు స్థానిక వైసీపీ కార్యాలయం వద్ద కూడా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యాలయం చుట్టూ ముళ్ల కంచెను సైతం ఏర్పాటు చేసి, ఎవరూ గుమిగూడకుండా ఆంక్షలు విధించారు. మరోవైపు, కడప నగరంలో వైసీపీ జిల్లా నేత రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ మంత్రి అంజాద్

## భారత్ మాకు ముఖ్య మిత్రదేశం

రష్యా ఆయిల్ కొనుగోళ్లపై అమెరికా కీలక వ్యాఖ్యలు



2లో

## సాలూరులో విచిత్ర రాజకీయం..

2లో

### జనసైనికులకు ఊహించని షాక్..!

వైసీపీకి రాజీనామా చేయని నేతకు జనసేన టికెట్



## ఎన్హెచ్ఎం ఉద్యోగుల జీతాల్లో కోత..

**జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో 1195ను రద్దు చేయాలని కవిత డిమాండ్**

**కొందరి ఉద్యోగులకు రూ.4,000 నుంచి రూ.5,000 వరకు జీతాలు తగ్గాయని ఆరోపణ**

**సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక**

2లో



నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల జీతాలను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 1195పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత అన్యాయమైన చర్య అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని ఈ నిర్ణయాన్ని సమీక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టండి

- స్థానిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికారం యంత్రాంగం విఫలమైందన్న జగన్
- ఈసీ ప్రేక్షక పాత్ర వహిస్తోందని విమర్శ
- చంద్రబాబు కనుసన్నల్లో ఈసీ పనిచేస్తోందని ఆరోపణ

2లో



ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని వైసీపీ అధినేత జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో స్థానిక

## విజయవాడ మేయర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన వంగవీటి రాధా



కూటమి ఉమ్మడి అభ్యర్థిగా జనసేన తరఫున బరిలోకి

# భారత్ మాకు ముఖ్య మిత్రదేశం:

**రష్యా ఇంధన కొనుగోళ్లపై ఆంక్షల నుంచి భారత్‌కు తాత్కాలిక మినహాయింపు**

**60 రోజుల పాటు మినహాయింపు ఇస్తున్నట్టు ప్రకటించిన ట్రంప్ ప్రభుత్వం**

**భారత్ ఒక్కసారిగా మారడం కష్టమని అమెరికా వ్యాఖ్య**

**భవిష్యత్తులో టారిఫ్‌ల ముప్పు పూర్తిగా తొలగిపోలేదని సంకేతాలు**

భారత్ అమెరికాకు అత్యంత ముఖ్యమైన మిత్రదేశమని, ఇంధన అవసరాల కోసం రష్యాపై ఆధారపడటాన్ని ఒక్క రోజులో మార్చుకోవడం కష్టమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో వ్యాఖ్యానించారు. రష్యా నుంచి భారీగా ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటున్న భారత్‌కు అమెరికా తాత్కాలిక ఊరట కల్పిస్తూ అమెరికా నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో రుబియో ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాపై విధించిన ఆంక్షల చట్టం నుంచి భారత్ సహా కొన్ని దేశాలకు 60 రోజుల పాటు మినహాయింపు ఇస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం 'లిండ్సే ఓ గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్' కింద ఈ వెయివర్‌పై సంతకం చేశారు. ఈ చట్టం ప్రకారం, రష్యా నుంచి అధిక మొత్తంలో చమురు, గ్యాస్ కొనుగోలు చేసే టాప్ 5 దేశాల (భారత్, చైనా సహా) నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే వస్తువులపై 100 శాతం వరకు టారిఫ్‌లు విధించే అధికారం ఉంది. అయితే, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ట్రంప్ ఈ నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేశారు.శనివారం వాషింగ్టన్‌లో విలేకరులతో మాట్లాడిన మార్కో రుబియో, ఈ నిర్ణయం వెనుక గల కారణాలను వివరించారు. "ఈ ఆంక్షలు కేవలం రష్యాపైనే కాదు. భారత్ వంటి ఇతర దేశాలపైనా టారిఫ్‌ల రూపంలో ప్రభావం చూపుతాయి. అందుకే అధ్యక్షుడు 60 రోజుల సమయం తీసుకుని, ప్రపంచ, అమెరికా ఆర్థిక వ్యవస్థలపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని భావిస్తున్నారు" అని తెలిపారు. భారత్ ఇంధన వనరులను వైవిధ్యపరుచుకుంటున్నప్పటికీ, రష్యా నుంచి ఇంకా గణనీయమైన మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తోందని, ఇది ఒక్కరోజులో మారే ప్రక్రియ కాదని ఆయన స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా నుంచి చౌకగా ముడి చమురు లభించడంతో భారత్ భారీగా దిగుమతులను పెంచుకుంది. ప్రస్తుతం భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా ఉంది. అయితే, తమ ఇంధన భద్రత కోసం వివిధ దేశాల నుంచి మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా కొనుగోళ్లు జరుపుతామని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉజ్బెకిస్థాన్, భారత్ పర్యటనలో ఉన్న రుబియో, భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమై, జామ్‌నగర్‌లోని రిఫైనరీని సందర్శించనున్నారు. ఈ 60 రోజుల అధ్యయనం తర్వాత అమెరికా తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతానికి ఈ మినహాయింపు భారత్‌కు ఉపశమనం కలిగించినప్పటికీ, భవిష్యత్తులో టారిఫ్‌ల ముప్పు పూర్తిగా తొలగిపోలేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పూల పండుగకు ఘనమైన ముగింపు

బతుకమ్మ పండుగ అంటే పూలను పేర్చి పూజలు చేయడమే కాదు.. పుట్టింటి ఆత్మీయతను గుర్తుచేసే అపురూపమైన వేడుక. వివాహమైన ఆడపడుచులు పుట్టింటికి చేరుకోవడం, కొత్త కోడళ్లు కుటుంబ సభ్యులతో కలిసిపోవడం, కొత్త అల్లుళ్ల రాకతో బంధుమిత్రుల సందడి పెరగడం పండుగకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి. కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరి ఆప్యాయంగా పలకరించుకోవడం, చిన్నారుల నవ్వులు, పెద్దల ఆశీస్సులతో ఇళ్లు ఆనందాల హరివిల్లుగా మారాయి.

**ప్రతి ఇంటా అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలి** సద్దుల బతుకమ్మ సందర్భంగా గౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజిస్తూ ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మహిళలు ఆకాంక్షించారు. రైతుల ఇళ్లలో పంటల సమృద్ధి నెలకొనాలని, యువతకు మంచి భవిష్యత్తు కలగాలని, పెద్దలకు ఆయురారోగ్యాలు చేకూరాలని కోరుకున్నారు. కొత్తగా వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టిన దంపతుల జీవితం ప్రేమానురాగాలతో నిండాలని, కొత్త కోడళ్లు అత్తింట్లో ఆత్మీయతను పొందాలని, కొత్త అల్లుళ్లు మామగారింటి అభిమానాన్ని అందుకోవాలని ఆశించారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్లు, బంధుమిత్రుల మధ్య అనుబంధాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు.

**సంప్రదాయాల పరిమళం.. బంధాల మాధుర్యం** తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు ప్రకృతి అందాలకు ప్రతిరూపంగా నిలిచాయి. మహిళలంతా సంప్రదాయ దుస్తుల్లో ఒకచోట చేరి పాటలు పాడుతూ, బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సంప్రదాయ పద్ధతుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి పండుగకు ముగింపు పలికారు. కుటుంబంలో ప్రేమ, బంధాల్లో ఆప్యాయత ఉండాలని, ప్రతి ఇంటా నవ్వులు విరబూయాలని బతుకమ్మ పండుగ చాటిచెప్పింది. పుట్టింటి మమకారం, అత్తింటి ఆదరణ, బంధుమిత్రుల అభిమానం కలగలిసి కుటుంబాల్లో పండుగ వెలుగులు నింపాయి. సద్దుల బతుకమ్మ వేడుకలతో తెలంగాణ పల్లెల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ప్రతి ఇంటా సిరిసంపదలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ఆకాంక్షిస్తూ మహిళలు పూల పండుగకు ఘనంగా వీడ్కోలు పలికారు.

# సాలూరులో విచిత్ర రాజకీయం..

**సాలూరు చైర్‌పర్సన్ అభ్యర్థిగా గొర్లె విజయకుమారి ఎంపిక**

**అధిష్ఠానం నిర్ణయంపై టీడీపీ, జనసేన శ్రేణుల ఆగ్రహం**

**వైఖరి మార్చుకోకపోతే మూకుమ్మడి రాజీనామాలు తప్పవన్న స్థానిక నేతలు**

పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు పురపాలక సంఘంలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. స్థానిక జనసైనికులకు పార్టీ అధిష్ఠానం ఊహించని నిర్ణయంతో షాక్ ఇచ్చింది. ప్రతిపక్ష వైసీపీలో కొనసాగుతున్న నాయకురాలికే జనసేన పార్టీ తరపున చైర్‌పర్సన్ టికెట్‌ను కేటాయించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ అనూహ్య పరిణామంతో అటు టీడీపీ, ఇటు జనసేన స్థానిక శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సాలూరు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పనిచేసిన గొర్లె విజయకుమారి, 2023 తర్వాత తన భర్తతో కలిసి వైకాపాలో చేరారు. అయితే, ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ ఆమెకు టికెట్ నిరాకరించింది. ఈ నేపథ్యంలో, ఆమెకు అనూహ్యంగా జనసేన నుంచి చైర్‌పర్సన్ అభ్యర్థిత్వం ఖరారు కావడం గమనార్హం.అయితే, విజయకుమారి ఇప్పటివరకు వైసీపీకి అధికారికంగా రాజీనామా చేయలేదు. అలాగే జనసేన పార్టీలో సభ్యత్వం కూడా తీసుకోలేదు. అయినప్పటికీ ఆమెకు టికెట్ కేటాయించడం కూటమిలో రాజకీయ దుమారం రేపుతోంది. జనసేన అధిష్ఠానం తీసుకున్న ఈ నిర్ణయంపై టీడీపీ, జనసేన కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విజయకుమారికి తాము సహకరించేది లేదని తెలుగుదేశం శ్రేణులు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు, పార్టీ అధిష్ఠానం తన వైఖరి మార్చుకోకపోతే తామంతా మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధమని స్థానిక జనసేన నాయకులు హెచ్చరిస్తున్నారు. శుక్రవారం సాలూరు పర్యటనకు వచ్చిన ఎమ్మెల్సీ నాగబాబు, 32 కౌన్సిలర్ స్థానాల్లోనూ నామినేషన్లు వేయాలని సూచించారని.. అటువంటిది తమతో కనీస సంప్రదింపులు జరపకుండా చైర్‌పర్సన్ టికెట్‌ను ఎలా ప్రకటిస్తారని స్థానిక నేతలు నిలదీస్తున్నారు. ఈ పరిణామాలతో సాలూరులో కూటమి పొత్తుల రాజకీయాలు గందరగోళంలో పడ్డాయి.

# ఏపీలో మున్సిపల్ ఎన్నికలు.. ముగిసిన నామినేషన్ల గడువు

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టమైన నామినేషన్ల స్వీకరణ ముగిసింది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు విధించిన గడువు ఆదివారం (అక్టోబర్ 18) మధ్యాహ్నం 3 గంటలతో ముగిసింది. చివరి రోజు కావడంతో రాష్ట్రవ్యాప్తంగా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు అభ్యర్థులు, వారి మద్దతుదారులతో కిటకిటలాడాయి.ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయానికి కార్యాలయ ప్రాంగణాల్లో ఉన్న వారందరికీ అధికారులు టోకెన్లు జారీ చేసి, వారి నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీతో పాటు స్వతంత్ర అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో పురపోరు రసవత్తరంగా మారనుంది.

**దర్శిలో వైసీపీకి ఎదురుదెబ్బ** ప్రకాశం జిల్లా దర్శిలో వైసీపీకి ఊహించని పరిణామం ఎదురైంది. గడువు ముగియడంతో దాదాపు 25 మంది వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేకపోయారు. సమయానికి కార్యాలయానికి చేరుకోలేకపోవడంతో వారు నిరాశగా వెనుదిరగాల్సి వచ్చింది. ఈ పరిణామం స్థానికంగా చర్చనీయాంశమైంది.

తదుపరి షెడ్యూల్ ఇదే

నామినేషన్ల పర్వం ముగియడంతో ఎన్నికల సంఘం తదుపరి ప్రక్రియపై దృష్టి సారించింది. షెడ్యూల్ ప్రకారం, రేపు (అక్టోబర్ 19) నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 21 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. ఉపసంహరణల గడువు ముగిసిన తర్వాత బరిలో నిలిచే తుది అభ్యర్థులపై స్పష్టత రానుంది. అక్టోబర్ 28న పోలింగ్ జరగనుండగా, అక్టోబర్ 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు.

# ఎన్హెచ్ఎం ఉద్యోగుల జీతాల్లో కోత..

బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఎన్హెచ్ఎం ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17,000 మంది ఎన్హెచ్ఎం ఉద్యోగులు పనిచేస్తుండగా, తాజా జీవో కారణంగా కొందరి జీతాల్లో రూ.4,000 నుంచి రూ.5,000 వరకు కోత పడిందని కవిత ఆరోపించారు. ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుతున్న ఈ క్లిష్ట సమయంలో జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొందరికి జీతాలు పెంచి, మరికొందరికి తగ్గించడంలో వివక్ష కనిపిస్తోందని ఆమె విమర్శించారు. కేంద్రం ఎన్హెచ్ఎం జీతాల కోసం నిధులు ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం వాటిని సకాలంలో విడుదల చేయడం లేదని ఆరోపించారు.ఎన్నికల ముందు ఎన్హెచ్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు వారికి న్యాయం చేయడం లేదని కవిత విమర్శించారు. కాంగ్రెస్ పాలిత హిమాచల్ ప్రదేశ్‌తో సహా ఏడు రాష్ట్రాలు ఇప్పటికే ఎన్హెచ్ఎం సిబ్బందిని పర్మినెంట్ చేశాయని గుర్తుచేశారు. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 30 శాతం జీతాలు పెంచి, వారిని క్రమబద్ధీకరించాలని అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ, వ్యాక్సినేషన్ కార్యక్రమాల్లో ఎన్హెచ్ఎం ఉద్యోగుల పాత్ర కీలకమని కవిత నొక్కి చెప్పారు. ఉద్యోగులు నిరసన తెలిపేందుకు అనుమతి నిరాకరించడం, ఆరోగ్య మంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు పెంచడంతో పాటు, ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ఉద్యోగులకు మద్దతుగా తమ సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

# ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టండి

సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో రాజ్యాంగ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, ప్రజాస్వామ్యాన్ని అధికార పార్టీ ఖూనీ చేస్తోందని ఆదివారం ఆయన తీవ్రంగా ఆరోపించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు కరవయ్యాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు కనుసన్నల్లోనే రాష్ట్ర ఎన్నికల సంఘం పనిచేస్తోందని జగన్ విమర్శించారు. నామినేషన్ కేంద్రాల వద్ద టీడీపీ వర్గాలు మాటువేసి, వైసీపీ అభ్యర్థులను దౌర్జన్యంగా అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. కేవలం రెండు రోజుల ముందు రిజర్వేషన్లు ప్రకటించి, 24 గంటల్లో నామినేషన్లు వేయమనడం ప్రతిపక్షానికి సమయం ఇవ్వకూడదనే కుట్రలో భాగమేనని ఆరోపించారు.గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఎస్ఈసీగా నిమ్మగడ్డ రమేశ్ కుమార్ ఉన్నప్పుడు కలెక్టర్లు, ఎస్పీలను బదిలీ చేసినా తాము ధైర్యంగా ఎన్నికలకు వెళ్లి విజయం సాధించామని జగన్ గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ఆ ధైర్యం లేదని విమర్శించారు. అన్నమయ్య జిల్లా పుంగనూరులో జరిగిన ఘర్షణల నేపథ్యంలో ఈ వివాదం మరింత ముదిరింది. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి తన పార్టీ అభ్యర్థులతో నామినేషన్ వేయడానికి వెళ్లినప్పుడు టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణలు చెలరేగాయి. ఈ హింసకు వైసీపీనే కారణమని టీడీపీ ఆరోపిస్తుండగా, తమ ఎంపీపైనే దాడి జరిగిందని వైసీపీ ప్రత్యారోపణలు చేస్తోంది. అయితే, నిబంధనలకు విరుద్ధంగా ఎంపీ మిథున్ రెడ్డి వందలాది మంది అనుచరులతో రావడం వల్లే ఉద్రిక్తత తలెత్తిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలపై ఇరు పార్టీల నేతలు రాష్ట్ర ఎన్నికల సంఘానికి పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నాయి. ఈ ఆరోపణలపై ఈసీ నివేదికలు కోరినట్లు సమాచారం.

# విజయవాడ మేయర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన వంగవీటి రాధా

**భారీ ర్యాలీగా వెళ్లి రిటర్నింగ్ అధికారికి పత్రాల సమర్పణ**

**సీఎం, డిప్యూటీ సీఎం సహకారంతో నగరాభివృద్ధి హామీ**

జనసేన నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ (వంగవీటి రాధా) విజయవాడ మేయర్ బరిలో నిలిచారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థిగా ఆయన ఇవాళ తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి తన కార్యాలయం నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ సమర్పించారు.ఈ సందర్భంగా వంగవీటి రాధా మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ, జనసేన, బీజేపీల పూర్తి ఆమోదంతోనే తాను పోటీ చేస్తున్నానని తెలిపారు. కూటమి మద్దతుతో తన విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, నగర ఎమ్మెల్యేల సహకారంతో విజయవాడను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. దివంగత కాపు నాయకుడు వంగవీటి మోహనరంగా కుమారుడైన రాధా, గతంలో కాంగ్రెస్, ప్రజారాజ్యం, వైఎస్సీపీ, టీడీపీ వంటి పార్టీలలో పనిచేసి ఇటీవలే జనసేన పార్టీలో చేరారు. రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విజయవాడ మేయర్ పోరు ఆసక్తికరంగా మారింది.

# కాంగ్రెస్ ప్రజా ఉద్యమానికి విరుగుడుగా బీజేపీ ప్రతివ్యూహం

రాజకీయంగా పైచేయి సాధించేందుకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రతివ్యూహాన్ని సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

**దేశవ్యాప్త ప్రచారానికి కమలనాథుల కసరత్తు**ఓటర్ల జాబితాల సవరణ, ఎన్నికల సంఘం పనితీరు వంటి అంశాలు ప్రజాస్వామ్య ప్రక్రియపై ప్రజలకు ఉన్న విశ్వాసంతో ముడిపడి ఉన్నాయి. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాల్లో ఉండటం, అనర్హమైన నమోదులను నిబంధనల ప్రకారం తొలగించడం, ఓటు హక్కు పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని బీజేపీ భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.కాంగ్రెస్ చేపడుతున్న ఉద్యమం ప్రజల్లో ప్రభావం చూపకుండా, తమ వాదనను విస్తృతంగా తీసుకెళ్లేందుకు దేశవ్యాప్త ప్రచారానికి పార్టీ అధిష్ఠానం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాల పార్టీ శాఖలను అప్రమత్తం చేయడంతో పాటు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కేంద్ర మంత్రులు, రాష్ట్రస్థాయి నాయకులు, క్షేత్రస్థాయి కార్యకర్తలను భాగస్వాములను చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం.బహిరంగ సభలు, ప్రజలతో ముఖాముఖి సమావేశాలు, స్థానిక స్థాయి కార్యక్రమాల ద్వారా కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానాలు ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అవసరమైన చోట ఇంటింటి ప్రచారం చేపట్టి ప్రజలకు పార్టీ వైఖరిని వివరించే అవకాశాలనూ పరిశీలిస్తున్నట్లు సమాచారం.

**ఏడు అంశాలే ప్రచార అస్త్రాలు** 'సర్' ప్రక్రియ అవసరం, ఎన్నికల సంఘం బాధ్యతలు, ఎన్నికల పారదర్శకత, కాంగ్రెస్ రాజకీయ వైఖరి, ప్రధాని నరేంద్ర మోదీ పాలన వంటి అంశాలను ఒకే ప్రచార వ్యూహంలో భాగం చేయాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ విమర్శలకు స్పందించడమే కాకుండా, ఆ పార్టీ గత పాలనను ప్రశ్నిస్తూ తమ ప్రభుత్వ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనేది వ్యూహంగా కనిపిస్తోంది. ఈ ప్రచారంలో ఏడు ప్రధాన అంశాలను ముందుకు తీసుకెళ్లాలని పార్టీ యోచిస్తున్నట్లు సమాచారం. వీటిని ప్రజలకు వివరించే బాధ్యతను ఎంపీలు, ఎమ్మెల్యేలు, కేంద్ర మంత్రులు, రాష్ట్రస్థాయి నేతలకు అప్పగించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎన్నికల రాజకీయాలు కీలకంగా మారనున్న రాష్ట్రాల్లో కేంద్ర మంత్రులతో ప్రచారం నిర్వహించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**ఎన్నికల రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి** దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా ఉత్తరప్రదేశ్, పంజాబ్, గోవా వంటి రాష్ట్రాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు సమాచారం. ఈ రాష్ట్రాల్లో పార్టీ రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడంతో పాటు, 'సర్' వివాదం తమకు ప్రతికూలంగా మారకుండా చూడాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను రంగంలోకి దించి ప్రచారానికి విస్తృత స్థాయి కల్పించాలని యోచిస్తున్నట్లు సమాచారం. బహిరంగ సభలతో పాటు స్థానిక సమావేశాలు నిర్వహించి ప్రజల సందేహాలకు సమాధానాలు ఇవ్వడం, అవసరాన్ని బట్టి ఇంటింటి ప్రచారం చేపట్టడం వంటి కార్యక్రమాలపైనా దృష్టి పెట్టే అవకాశం ఉంది.అయితే, 'సర్' వివాదమే ఎన్నికల ఫలితాలను నిర్ణయిస్తుందని చెప్పలేం. స్థానిక సమస్యలు, ప్రభుత్వాల పనితీరు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, సంక్షేమ పథకాలు, సామాజిక సమీకరణాలు కూడా ఓటర్ల నిర్ణయాన్ని ప్రభావితం చేస్తాయి. అందువల్ల బీజేపీ ప్రచారం ఎంతవరకు ఫలితాన్నిస్తుందనేది ఆయా రాష్ట్రాల్లోని రాజకీయ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.

**తెలంగాణలోనూ కార్యాచరణకు సన్నాహాలు** దేశవ్యాప్త ప్రచారాన్ని తెలంగాణలోనూ అమలు చేసేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం సిద్ధమవుతున్నట్లు సమాచారం. దసరా పండుగ తర్వాత రాష్ట్రంలో ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

'సర్' ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఎన్నికల సంఘం బాధ్యతలు, ఓటర్ల జాబితాల సవరణలో అనుసరించే విధానాలను వివరించడంపై దృష్టి పెట్టే అవకాశం ఉంది. అదే సమయంలో కాంగ్రెస్ వైఖరిని ప్రశ్నిస్తూ, కేంద్ర ప్రభుత్వ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# కోల్‌కతా తొక్కిసలాట ఘటన.. బాధితులను పరామర్శించిన అమిత్ షా..

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో దుర్గా పూజ ఉత్సవాల్లో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఉత్తర కోల్‌కతాలోని చోర్‌బగాన్ సార్వజనిన్ దుర్గా పూజ మండపం వద్ద జరిగిన తొక్కిసలాటలో 19 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటన నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేడు కోల్‌కతాలో పర్యటించి, బాధితులను పరామర్శించారు.ఈ విషాద ఘటన కారణంగా రాష్ట్రంలో తన ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలను అమిత్ షా వాయిదా వేసుకున్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి వెంటరాగా, ఆయన నగరంలోని ఒక ప్రైవేట్ నర్సింగ్ హోంలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్. రవి, రాష్ట్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ శరద్‌వత్ ముఖర్జీ కూడా గాయపడిన వారిని పరామర్శించారు. ఈ ఘటనపై కోల్‌కతా పోలీసులు వేగంగా స్పందించారు. తొలుత 14 మందిని అదుపులోకి తీసుకోగా, విచారణ అనంతరం పూజా కమిటీ నిర్వాహకులు, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సహా ఏడుగురిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో కమిటీ కార్యదర్శి, ఉపాధ్యక్షుడు కూడా ఉన్నారు. పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి, హత్యకు సమానం కాని నరహత్య కింద అభియోగాలు నమోదు చేశారు. శనివారం సాయంత్రం ఆకస్మిక వర్షం కురవడంతో భక్తులు భయాందోళనలకు గురయ్యారు. అదే సమయంలో మండపంలో తప్పుడు ప్రకటనలు చేయడంతో గందరగోళం చెలరేగి తొక్కిసలాటకు దారితీసిందని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఇరుకైన ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా సిబ్బంది కొరత, గుంపును అదుపు చేయడంలో వైఫల్యం వంటివి కూడా ఈ దుర్ఘటనకు ప్రధాన కారణాలుగా గుర్తించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపేందుకు కలకత్తా హైకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 లక్షల నష్టపరిహారంతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు తలా రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించింది.

# పండగ పూట ఛార్జీల బాదుడు..

పండగకు సొంతూళ్లకు వెళ్లేవారి ఉత్సాహాన్ని ఈ ఛార్జీల పెంపు దెబ్బతీసిందని ఆయన ఆరోపించారు. ఛార్జీల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.సాధారణ సర్వీసులను తగ్గించి, వాటినే పండగ స్పెషల్ బస్సులుగా చూపిస్తూ అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు సాధారణ టికెట్ ధర రూ. 230 ఉండగా, ఇప్పుడు రూ. 400 వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే మహబూబ్‌నగర్ నుంచి ఎంజీబీఎస్‌కు రూ. 220 ఉన్న టికెట్‌ను రూ. 290కి పైగా పెంచారని తెలిపారు. ఇదేనా మీ ప్రజా పాలన? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అయితే, ఈ ఛార్జీల పెంపు కేవలం పండగ రద్దీ కోసం నడుపుతున్న 7,000 ప్రత్యేక బస్సులకు మాత్రమే వర్తిస్తుందని టీజీఎస్ఆర్టీసీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. సాధారణ సర్వీసుల్లో ఛార్జీలు యథాతథంగానే ఉన్నాయని తెలిపాయి. పండగ సమయంలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చిన తర్వాత బస్సులు ఖాళీగా తిరిగి రావడం వల్ల అయ్యే నిర్వహణ ఖర్చులను భర్తీ చేసేందుకు ఈ 50 శాతం సర్ఛార్జి విధిస్తున్నట్లు అధికారులు వివరిస్తున్నారు. 2003లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు (జీవో ఎంఎస్ నెం. 16) ప్రకారమే ఈ సర్ఛార్జిని వసూలు చేస్తున్నామని, ఇది కొత్త విధానం కాదని టీజీఎస్ఆర్టీసీ చెబుతోంది. అయినప్పటికీ, పండగ వేళ ఛార్జీల పెంపు సరైంది కాదని ప్రతిపక్షాలు విమర్శిస్తుండటంతో ఈ అంశంపై రాజకీయంగా చర్చ మొదలైంది.

# ప్రజాస్వామ్యంపై మీరు నీతులు చెప్పడమా?:

ప్రజాస్వామ్యం గురించి నేడు మాట్లాడుతున్న జగన్, వారి హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల అరాచకాలకు ముందుగా సమాధానం చెప్పాలని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన సోషల్ మీడియాలో స్పందిస్తూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్షాలపై జరిగిన దాడులను, ప్రజాస్వామ్య ఉల్లంఘనలను గుర్తు చేస్తూ జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు."నేడు ప్రజాస్వామ్యం గురించి, రాజ్యాంగం గురించి మాట్లాడుతున్న జగన్ గారిని నేను ఒకటే సూటిగా ప్రశ్నిస్తున్నాను. 2020లో స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరు, మీ ప్రభుత్వం చేసిన అరాచకాలకు ముందు సమాధానం చెప్పండి. ఆ తర్వాతే ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు మీకు ఉంటుంది.ఆనాడు మాచర్లలో టీడీపీ నేతలు బోండా ఉమ, బుద్ధా వెంకన్నల వాహనంపై మీ పార్టీ శ్రేణులు దాడి చేసినప్పుడు మీకు ప్రజాస్వామ్యం గుర్తుకురాలేదా? పుంగనూరులో జనసేన అభ్యర్థి నామినేషన్ పత్రాలు చించివేసినప్పుడు రాజ్యాంగం ఏమైంది? మీ ఐదేళ్ల పాలనలో టీడీపీ, జనసేన అభ్యర్థులను నామినేషన్లు కూడా వేయకుండా అడ్డుకున్నారని వచ్చిన వేలాది ఫిర్యాదులకు మీ దగ్గర సమాధానం ఉందా? వీటన్నిటికీ జవాబు చెప్పకుండా ఈరోజు మీరు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉంది.ఇప్పుడు ఎన్నికల సంఘం స్వతంత్రత గురించి మాట్లాడుతున్నారు కదా? మరి నాడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా ఉన్న నిమ్మగడ్డ రమేశ్ కుమార్ పదవీకాలాన్ని తగ్గిస్తూ ఆర్డినెన్స్ ఎందుకు తీసుకొచ్చారు? ఆ చర్యను హైకోర్టు తప్పుబడుతూ కొట్టివేసిన విషయం మర్చిపోయారా? మీ హయాంలో బెదిరింపులు, బలవంతపు ఉపసంహరణల ద్వారా ఏకగ్రీవాలు చేసుకున్నప్పుడు ప్రజాస్వామ్యం ఏమైందో చెప్పాలి.మీ పార్టీ నాయకుల దాడులు, బెదిరింపులతో మా కార్యకర్తల ప్రాణాలు కాపాడుకోవడమే గగనమైంది. అందుకే, తప్పనిసరి పరిస్థితుల్లో మేము స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాల్సి వచ్చింది. ఈ విషయం మీరు మర్చిపోయినా, ప్రజలు మర్చిపోలేదు. మిథున్‌రెడ్డి ఘటనతో సహా అన్ని ఎన్నికల హింసాత్మక ఘటనలపై నిష్పాక్షిక దర్యాప్తు జరగాలని మేము డిమాండ్ చేస్తున్నాం. తప్పు ఎవరు చేసినా చట్టం ముందు అందరూ సమానమే. చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాను" అని స్పష్టం చేశారు.

# పులివెందులలో హైటెన్షన్..

బాషాను పోలీసులు గృహనిర్బంధంలో ఉంచారు. ఇదే తరహాలో పల్నాడు జిల్లాలోనూ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిని నరసరావుపేటలోని ఆయన నివాసంలో గృహనిర్బంధం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే ఈ చర్యలు తీసుకుంటున్నామని, ఎవరూ గుంపులుగా చేరి ఉద్రిక్తతలు సృష్టించకుండా చూస్తున్నామని పోలీసు వర్గాలు వివరించాయి.

## ఫ్రాన్స్‌లో హింసాత్మక నిరసనలు.. 143 ఏళ్ల చారిత్రక భవనానికి నిప్పు

ఫ్రాన్స్‌లో పెరుగుతున్న జీవన వ్యయానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారి తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. ఈ ఆందోళనల్లో భాగంగా 143 ఏళ్ల నాటి చారిత్రక లిమోజెస్ టౌన్ హాల్ భవనానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో భవనం చాలా వరకు ధ్వంసమైంది.ఈ భవనానికి 1873లో నిర్మాణం ప్రారంభం కాగా, 1883లో అధికారికంగా ప్రారంభించడం జరిగింది. ఈ భవనం ఫ్రాన్స్‌లో చారిత్రక కట్టడంగా గుర్తింపు పొందింది. ముసుగులు ధరించిన కొందరు ఆందోళనకారులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అధికారులు తెలిపారు. మంటల కారణంగా భవనం పైకప్పు పూర్తిగా కూలిపోయిందని, బయటి భాగంలో మూడింట రెండొంతులు నాశనమైందని వెల్లడించారు. ఇది దేశ వారసత్వ సంపదకు జరిగిన ఘోర విపత్తు అని స్థానిక ప్రిఫెక్ట్ మారిస్ బరేట్ ఆవేదన వ్యక్తం చేశారు. దుండగులు ఉద్దేశపూర్వకంగానే ఈ దాడికి పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు.దేశంలో పెరుగుతున్న జీవన వ్యయం, పాఠశాలల్లో పరిస్థితులకు వ్యతిరేకంగా లక్షలాది మంది మొదట శాంతియుతంగా ప్రదర్శనలు చేపట్టారు. అయితే, పారిస్‌తో పాటు మార్సెల్, లియోన్, లిల్లే వంటి నగరాల్లోనూ ఈ నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు లూటీలకు, దహనకాండలకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో దేశవ్యాప్తంగా సుమారు 1200 మందిని అదుపులోకి తీసుకున్నామని, 150 మందికి పైగా పోలీసులు గాయపడ్డారని ఫ్రెంచ్ అధికారులు తెలిపారు. ఈ హింసను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తీవ్రంగా ఖండించారు. "మన గణతంత్రంలో హింసకు తావులేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఎఈ ఘటనపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫ్రాన్స్‌లో నెలకొన్న అశాంతికి వలస విధానాలే కారణమని ఆయన ఆరోపించారు. "వైవిధ్యం, కరుణ పేరుతో పాశ్చాత్య ఉదారవాదులు మూడో ప్రపంచ దేశాలను ఫ్రాన్స్ వంటి దేశాల్లోకి దిగుమతి చేసుకున్నారు. కానీ, వారిని కలుపుకుపోవడం వంటి ప్రాథమిక ప్రశ్నలను విస్మరించారు" అని వ్యాఖ్యానించారు.

# పదుల సంఖ్యలో బోర్లుఉన్నా తప్పని నీటి కష్టాలు.





**దూరం నుంచి వచ్చి ఒకే బోరు పంపు వద్ద నీళ్లు పట్టుకోవాల్సిన దుస్థితి. వాటర్‌మెన్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు.**

**బేతంచెర్ల అక్టోబర్ 18 ( నంది పత్రిక ).** మండలం పరిధిలోని ఆర్ఎస్. రంగాపురం గ్రామంలో 11 బోరు బావులకు మోటార్లు ఉన్నప్పటికీ,ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. గోరుకల్లు రిజర్వాయర్ నుంచి నీరు వస్తున్నా, గ్రామంలో సక్రమంగా నీటి సరఫరా జరగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రాంతాలకు నీరు అందక పోవడంతో,ప్రజలు దూర ప్రాంతాల నుంచి వచ్చి ఒకే మోటారు వద్ద నీళ్లు పట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు.

**వాటర్‌మెన్ల ఇష్టారాజ్యమా?** ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో నీటి సరఫరా బాధ్యతలు నిర్వహించేందుకు ఇద్దరు వాటర్‌మెన్లు ఉన్నప్పటికీ, వారు విధులను సక్రమంగా నిర్వహించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నీళ్లు ఎప్పుడు వదులు తారో తెలియక, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. నీటి కోసం ప్రశ్నిస్తే బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాల్సిన సిబ్బంది, “మా ఇష్టం వచ్చినప్పుడు నీళ్లు వదులుతాం“ అని అంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**ప్రజల ఫిర్యాదులపై పంచాయతీ అధికారి ఏమన్నారంటే?** గ్రామంలో తాగునీటి సమస్యపై ప్రజలు పంచాయతీ అధికారి సుధీర్ నందకుమార్‌ను ప్రశ్నించగా, గ్రామంలో రోజూ నీళ్లు వస్తున్నాయని, అయితే వాటర్‌మెన్లు సక్రమంగా పట్టించుకోవడం లేదని ప్రజల నుంచి తనకు ఫిర్యాదులు అందుతున్నాయని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. సిబ్బంది పనితీరుపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో,నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు అభిప్రాయ పడుతున్నారు.

**వాటర్‌మెన్లను మార్చాలని గ్రామస్తుల డిమాండ్** గ్రామంలో 11 బోరు మోటార్లు ఉన్నా, ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి నీళ్లు పట్టుకోవాల్సి రావడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.నీటి సరఫరా సక్రమంగా నిర్వహించ లేని సిబ్బందిపై అధికారులు విచారణ జరిపి,నిర్లక్ష్యం నిర్ధారణ అయితే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ కోరుతున్నారు.

అవసరమైతే ప్రస్తుత వాటర్‌మెన్ల స్థానంలో కొత్తవారిని నియమించి, ప్రతి ప్రాంతానికీ నీరు అందేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

**సమస్య పరిష్కారం కాకపోతే రోడ్డుపై బైఠాయిస్తాం!**

తాగునీటి సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటి సరఫరాను పర్యవేక్షించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్య ఇలాగే కొనసాగితే రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతామని హెచ్చరిస్తున్నారు. 11 బోరు మోటార్లు ఉన్నా ప్రజలకు నీటి కష్టాలు ఎందుకు? ఇద్దరు వాటర్‌మెన్లు ఉన్నా సరఫరా సక్రమంగా ఎందుకు జరగడం లేదు? ఈ ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పి, గ్రామస్తుల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## దుర్గాదేవి రూపంలో అలంకారం





**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 18:** దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయంలో 8వ రోజు అమ్మవారిని దుర్గాదేవి రూపంలో అలంకరించారు. అమ్మవారికి అర్చనా నవగ్రహ మండపారాధన మహా మంగళ హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ గావించారు. బండి ఆత్మకూరుకు చెందిన ఉభయ దాతలు దేసు సుంకి రెడ్డి, వరలక్ష్మమ్మ, ఈర్నపాడు గ్రామానికి చెందిన పుల్యాల మహేశ్వర రెడ్డి, ఉమాదేవి, దంపతులు ఆలయంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగప్రసాద్, దేవస్థానం చైర్మన్ అల్లె చెన్నారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు భాస్కర శర్మ సురేష్ శర్మ తో పాటు భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. బండి ఆత్మకూరు లోని జనార్ధన స్వామి దేవాలయంలో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. స్థానిక చౌడేశ్వరి ఆలయంలో కూడా అమ్మవారిని దుర్గాదేవి రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాల వితరణ గావించారు.

## అరుదైన శివలింగం.. అపురూపమైన ఆధ్యాత్మిక వారసత్వం

**శివాలపల్లి శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం**

**బొల్లు రామోహన్**



**కడప అక్టోబర్ 18 (నంది పత్రిక రిపోర్టర్)**కడప జిల్లా పుష్పగిరి సమీపం లోని శివాలపల్లి శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం ఆధ్యాత్మిక విశిష్టతతో పాటు వారసత్వ సంపదకు ప్రతీకగా నిలుస్తోంది. శివలింగంపై కనిపించే బ్రహ్మసూత్రాల వంటి గుర్తులు ఈ ఆలయానికి ప్రత్యేక ఆకర్షణ. పెన్నా తీరాన వెలసిన పుష్పగిరి క్షేత్రం శైవ, వైష్ణవ సంప్ర దాయాల సమన్వయానికి ప్రసిద్ధి. శైవ సంప్ర దాయంలో పుష్పగిరిని “మధ్య కైలాసం“గా పిలుస్తారు. ఈ ఆధ్యాత్మిక వారసత్వానికి సమీపంలోని శివాలపల్లి ఆలయం తనదైన చారిత్రక ప్రాధాన్యాన్ని కలిగి ఉంది. శివలింగంపై ప్రత్యేక గుర్తులు, శిల్పశాస్త్ర విశేషాలు, నిర్మాణకాలం, చారిత్రక నేపథ్యం తెలుసుకోవడానికి శాసనాలు, నిర్మాణశైలి, స్థానిక కథనాలపై సమగ్ర పరిశోధన జరగాల్సి ఉంది. నేటి తరానికి ఆలయాలు కేవలం ప్రార్థనా స్థలాలు మాత్రమే కావు. అవి మన పూర్వీకుల కళానై పుణ్యానికి నిలువెత్తు సాక్ష్యాలు. శాసనాలను, శిల్పాలను కాపాడి, ఆలయాల చరిత్రను పరిశోధకుల సహకారంతో నమోదు చేసి భావితరాప లకు అందిం చాలి. భక్తితో ఆలయాన్ని దర్శిద్దాం,బా ధ్యతతో దాని వార సత్వాన్ని కాపాడుదాం.

## 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జె.పృథ్వీరాజ్ నామినేషన్



**డోన్ నంది పత్రిక, అక్టోబర్ 18**నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేస్తుండటంతో పట్టణంలో రాజకీయ సందడి నెలకొంది. ఈ క్రమంలో ఆదివారం నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 22వ వార్డు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా జె. పృథ్వీరాజ్ తన నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను బరిలోకి దింపుతున్నాయి. ఈ నేపథ్యంలో వార్డుల వారీగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తూ ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నారు. నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుండటంతో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం కనిపిస్తోంది. డోన్ మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు ఆసక్తి చూపుతుండటంతో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. రానున్న రోజుల్లో రాజకీయ పరిణామాలు మరింత ఆసక్తికరంగా మారనున్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు.

**కమిషనర్ జయకృష్ణ.**



**తిరుపతి బ్యూరో చీఫ్ అక్టోబర్ 18 నంది పత్రిక** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను ఈనెల 19వ తేదీ నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల సందర్భంగా రద్దు చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ జయకృష్ణ, ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల వలన సోమవారం పి.జి.ఆర్.ఎస్. రద్దు చేశామని కావున ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి సహకరించాలని తెలిపారు.

## 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బోయ చంద్రకళ నామినేషన్



**డోన్ నంది పత్రిక, అక్టోబర్ 18:** నంద్యాల జిల్లా డోన్ పట్టణ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చిగురుమానిపేటకు చెందిన బోయ చంద్రకళ 18వ వార్డు కౌన్సిలర్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. డోన్ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో విజయం సాధించాలనే లక్ష్యంతో ఆమె స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో అభ్యర్థుల సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన ఉండాలి

**జిల్లా జనరల్ అబ్జర్వర్ బి. అనిల్ కుమార్ రెడ్డి, ఐఏఎస్**



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ఎన్నికల నిర్వహణ ప్రక్రియ, బాధ్యతలపై సంబంధిత సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని కర్నూలు జిల్లా జనరల్ అబ్జర్వర్ బి. అనిల్ కుమార్ రెడ్డి, ఐఏఎస్ అన్నారు. ఆదివారం ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాల (టౌన్)లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను, అలాగే వెంకటరమణ కాలనీలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ స్థాన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం, ఇందిరాగాంధీ నగర్‌లోని 59, 60, 61 వార్డుల రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలను అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బి. అనిల్ కుమార్ రెడ్డి, ఐఏఎస్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియపై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులు, బాధ్యతలను ఎన్నికల సంఘం హ్యాండ్‌బుక్ మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులకు అందించిన శిక్షణలో వివరించిన అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు. చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. ఎన్నికల విధులను ఎన్నికల మార్గదర్శకాల ప్రకారం నిర్వహిస్తూ, పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అథెనా స్కూల్‌లో బ్యాలెట్ బాక్సులను తీసుకొని, పోలింగ్ కేంద్రాల్లో ఉపయోగించి తిరిగి అప్పగించేంత వరకు ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సామగ్రి వినియోగం, పోలింగ్ నిర్వహణ, ఎన్నికల విధివిధానాలపై పూర్తి అవగాహనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. అంతకన్నా ముందు జిల్లా జనరల్ అబ్జర్వర్ బి. అనిల్ కుమార్ రెడ్డి, ఐఏఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో కమిషనర్ చల్లా ఓబులేసు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందించి, ఎన్నికల నిర్వహణ స్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మేయర్ స్థాన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె. వేణుగోపాల్, 59, 60, 61 వార్డుల రిటర్నింగ్ అధికారి ఐ.డి. శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** సోమవారం స్థానిక సంస్థల ఎన్నికలు మరియు మహర్నవమి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉన్నందున కర్నూలు కలెక్టరేట్ లో మరియు డివిజన్, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని, అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు ఎవరూ రాకూడదని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే డివిజన్, మండల స్థాయిలో కూడా పీజీఆర్ఎస్ నిర్వహించడం జరగదని తెలిపారు.

## బేతంచెర్ల నగర పంచాయతీలో కౌన్సిలర్ స్థానాలకు సీపీఐ తరపున నామినేషన్లు.




**బేతంచెర్ల అక్టోబర్ 18 ( నంది పత్రిక )** బేతంచెర్ల నగర పంచాయతీలోని 19, 21, 22, వార్డు కౌన్సిలర్ స్థానాలకు సీపీఐ తరపున నామినేషన్లను చివరి రోజు ఆదివారం దాఖలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్న బరిలో నిలిచిన కౌన్సిలర్ అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. ప్రతినిత్యం ప్రజల పక్షాన పోరాడే మా అభ్యర్థులను ఎన్నికలలో గెలిపిస్తే పట్టణం లోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత పెద్దఎత్తున రాజీలేని పోరాటాలు చేస్తామని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ యన్న ఓటరు మహా శయులకు పిలుపునిచ్చారు. బేతంచెర్ల నగర పంచాయతి ఎన్నికల బరిలో సీపీఐ కౌన్సిలర్ అభ్యర్థులుగా 19వ వార్డు యన్న. ఉదయ్ కుమార్ (ఎస్సీ జనరల్)21వ వార్డు యన్న. చిన్న చెన్నమ్మ (మహిళ రిజర్వుడు)22వ వార్డు పూసల. గంగమ్మ (మహిళ రిజర్వుడు)



# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ..

### అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రతిపక్షాలపై దౌర్జన్యాలు: మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి



బద్వేల్, అక్టోబర్ 18 (నంది పత్రిక ) ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ప్రతిపక్ష అభ్యర్థులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని, అధికార పార్టీకి చెందిన నాయకులు మాత్రమే నామినేషన్లు వేసేలా పరిస్థితులు కల్పిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నామినేషన్ పత్రాలను చించివేయడం, అభ్యర్థులపై దాడులు చేయడం, కత్తులతో పొడవడం, మహిళలను సైతం వదలకుండా దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. పోలీసుల సమక్షంలోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ అధికారులు ప్రేక్షకపాత్ర వహించడం దురదృష్టకరమన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సైతం స్వతంత్రంగా వ్యవహరించకుండా అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపించారు.

**బద్వేల్‌లో నామినేషన్ పత్రాలు చించివేశారని ఆరోపణలు**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో మధ్యాహ్నం వరకు ప్రశాంతంగా కొనసాగిన పరిస్థితులు, మధ్యాహ్నం మూడు గంటల సమయంలో మారిపోయాయని నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. వందలాది మంది అధికార పార్టీకి చెందిన వ్యక్తులు కార్యాలయాల్లోకి ప్రవేశించి, పోలీసుల సమక్షంలోనే నామినేషన్ పత్రాలను చించివేయడం, ఎత్తుకెళ్లడం వంటి ఘటనలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి సాయికృష్ణ, గురుమోహన్‌తో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులను బయటకు రాకుండా గృహనిర్బంధంలో ఉంచారని, అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అధికారులు, పోలీసులు అడ్డుపడ్డారని విమర్శించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోనూ ఇదే తరహా ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు.

**హైకోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోవడం లేదు**

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు పోలీసు రక్షణ కల్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, వాటిని అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదని నాగార్జునరెడ్డి ఆరోపించారు. నామినేషన్లు వేసేందుకు వచ్చిన ప్రతిపక్ష అభ్యర్థులను అడ్డుకోవడం, వారిపై దాడులు చేయడం, పత్రాలను చించివేయడం జరుగుతున్నా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, గురుమూర్తిపై దాడులు జరిగినప్పటికీ దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుండా, తిరిగి ఎంపీలు, వైఎస్సార్‌సీపీ నాయకులపైనే కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. ఈ పరిణామాలు ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు.

**బీజేపీ, జనసేనకు కూడా మాయని మచ్చ**

ఎన్నికల్లో ప్రజల మద్దతుతో గెలవలేమనే భయంతోనే అధికార పార్టీ నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని నాగార్జునరెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న బీజేపీ, జనసేనకు కూడా ఈ పరిణామాలు మాయని మచ్చగా మిగిలిపోతాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించి, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న దౌర్జన్యాలను అరికట్టకపోతే బీజేపీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యంపై చర్చ జరగాలి**

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. ఇప్పుడు నాటుతున్న మొక్క రేపు మహావృక్షంగా మారి మీకే ప్రమాదకరంగా మారుతుందని హెచ్చరించిన విషయాన్ని నాగార్జునరెడ్డి గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో జరుగుతున్నాయని ఆరోపిస్తున్న దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో 13 కోట్ల ఓట్లు తొలగించారని, ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రభుత్వం ఇప్పటికే విమర్శలు ఎదుర్కొంటోందని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై కూడా స్పందించకపోతే దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందని పోతిరెడ్డి నాగార్జునరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# పబ్బతి వేణు గోపాల్ కుఅపూర్వ ఆదరణ

### నామినేషన్ కు హాజరైన కూటమినేతలు

### మా వార్డు బిడ్డ అంటున్న 15వ వార్డు ప్రజలు

### అంబారాన్ని అంటిన సంబరాలు



నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 18 ( నంది పత్రిక ) బిజెపి ,జనసేన, తెలుగుదేశం కూటమి 15వ వార్డు బిజెపి అభ్యర్థి పబ్బతి వేణుగోపాల్ నామినేషన్ కార్యక్రమం ఆదివారం వార్డు ప్రజల మధ్య సంబరాల మధ్య దిగ్విజయంగా జరిగింది కూటమి ధర్మంలో భాగంగా న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ,టిడిపి నాయకులు జిల్లెల్ల శ్రీరాములు, బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, పసుపుల రవికుమార్ ,డాక్టర్ ఇంటి ఆదినారాయణ, కేతేటి చంద్రశేఖర్, బలరాం జనసేన నాయకులు పాల్గొన్నారు 15వ వార్డులో ఎల్ కె ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా పద్ధతి వేణుగోపాల్ స్వగృహం నుండి 15వ వార్డు ప్రజలు హారతి ఇచ్చి విజయ తిలకం దిద్ది నామినేషన్ కార్యక్రమ మహోత్సవాన్ని ఆరంభించారు అనంతరం గత మూడు దశాబ్దాలకు పైగా ఈ వార్డులోనే పుట్టి పెరిగి ఇంతటి వాడేనా మా వార్డు బిడ్డ పీఏ వి గ్రూప్ చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ ను గెలిపిస్తామని నినాదాలు చేశారు ఎన్ ఎండి ఫరూక్, అభిరుచి మధు కూటమి నాయకులు వెంటరాగా సతీమణి అపర్ణతో కలిసి ఇంటి వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి మున్సిపల్ కార్యాలయం వద్ద చేరుకున్నారు



# దమ్ము ధైర్యం ఉంటే బద్వేల్ మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించండి!







### బద్వేల్‌లో వైఎస్సార్‌సీపీ నాయకుల అరెస్టు.. పోరుమామిళ్లకు తరలింపు

బద్వేల్, అక్టోబర్ 18 (నంది పత్రిక):బద్వేల్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. బద్వేల్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భారీగా పోలీసులను మోహరించిన పోలీసులు.. నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, యువ నాయకుడు, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్యరెడ్డి, బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి సాయికృష్ణతో పాటు పలువురు నాయకులను అరెస్టు చేసి పోరుమామిళ్లకు తరలించారు. నాయకులను తరలించే సమయంలో పార్టీ శ్రేణులు అడ్డుకునేందుకు ప్రయత్నించగా, పోలీసులు వారిని చెదరగొట్టారు.

**నామినేషన్ పత్రాలు చించివేశారని ఆరోపణలు**

బద్వేల్ మున్సిపల్ కార్యాలయంలో టీడీపీ ఇన్‌చార్జి సూర్యనారాయణరెడ్డి అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు సంబంధించిన నామినేషన్ పత్రాలను బలవంతంగా బయటకు తీసుకెళ్లి చించివేసినట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు. నామినేషన్లు దాఖలు చేసినట్లు తమ వద్ద రసీదులు, ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**అరెస్టులపై ఆదిత్యరెడ్డి ఆగ్రహం** ఈ సందర్భంగా దేవసాని ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ.. బద్వేల్ మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఎదుర్కొనే ధైర్యం లేక అధికారాన్ని అడ్డం పెట్టుకొని నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్ అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. నామినేషన్ల దాఖలుకు చివరి రోజైన శుక్రవారం మరో 20 నామినేషన్లు వేయాల్సి ఉండగా, ముఖ్య నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి సూర్యనారాయణరెడ్డికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే బద్వేల్ మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి అడ్డంకులు లేకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని సవాల్ విసిరారు. తమకు జరిగిన అన్యాయంపై హైకోర్టును ఆశ్రయించి న్యాయం పొందుతామని, న్యాయపోరాటం ద్వారా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని సాధించుకుంటామని స్పష్టం చేశారు.

**నామినేషన్ల చివరి రోజున అరెస్టులు సరికాదు: గోవిందరెడ్డి** ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి మాట్లాడుతూ.. నామినేషన్ల ప్రక్రియకు టీడీపీ నాయకుల వ్యవహారశైలి వల్ల ఆటంకాలు ఏర్పడుతున్నాయని ఆరోపించారు. మరో 20 నామినేషన్లు దాఖలు చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్న సమయంలో పోలీసులు కార్యాలయానికి వచ్చి తనతో పాటు ఆదిత్యరెడ్డి, కల్లూరి రమణారెడ్డి, ఇతర నాయకులను అరెస్టు చేసి పోరుమామిళ్లకు తరలించారని తెలిపారు. నామినేషన్ల చివరి రోజున నాయకులను నిర్బంధించడం వల్ల అభ్యర్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు సజావుగా జరుగుతాయనే నమ్మకం ప్రస్తుత పరిస్థితుల్లో కలగడం లేదని, ఈ విషయాన్ని సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు న్యాయం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని వెల్లడించారు. ఎస్పీ, అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ తగిన స్పందన లభించలేదని పేర్కొన్నారు.

**అరెస్టులకు వ్యతిరేకంగా నిరసన** గోవిందరెడ్డి, ఆదిత్యరెడ్డి, కల్లూరి రమణారెడ్డిలను పోరుమామిళ్లకు తరలిస్తున్న సమయంలో ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో చేరుకొని అరెస్టులను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి అభ్యర్థికి నామినేషన్ దాఖలు చేసే అవకాశం కల్పించాలని, రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు.

**ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి**

బద్వేల్ మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. నామినేషన్లకు అడ్డంకులు లేకుండా చూడాలని, అరెస్టులు, నిర్బంధాల ద్వారా ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు తమకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకునే అవకాశం కల్పించాలని, ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవించాలని సవాల్ విసిరారు.

### బేతంచెర్ల నగర పంచాయితీలో సిపిఎంపార్టీ అభ్యర్థులుగా 2 నామినేషన్ లు దాఖలు.





బేతంచెర్ల అక్టోబర్ 18 ( నంది పత్రిక ). స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా, బేతంచెర్ల నగర పంచాయితీ ఎన్నికలలో, సిపిఎం పార్టి అభ్యర్థులుగా ఇద్దరు (2 ) నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించడం జరిగింది. 22 వవార్డు లో ( బి సి. మహిళ రిజర్వేషన్) యాస్మిన్ మరియు 8 వ వార్డులో (బి సి జనరల్ ) షేక్ ఖాజా బాష నామినేసన్లు వేయడం జరిగింది.

# కూటమి అభ్యర్థికి ఓటు కడప నగర అభివృద్ధికి చోటు

### మీ ఆడబిడ్డ - మల్లి సువర్ణ



కడప అక్టోబర్ 18 (నంది పత్రిక రిపోర్టర్)కడప మేయర్ కూటమి అభ్యర్థిగా నాకు అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి,గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ కి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి యువనేత నారాలోకేష్ కి, మన కడప ఎమ్మెల్యే ఆర్. మాధవిరెడ్డికి,ఎమ్మెల్సీ ఆర్. శ్రీనివాసరెడ్డికి,జిల్లా అధ్యక్షులు డి భూపేష్ రెడ్డికి కడప జిల్లా తెలుగుదేశం నాయకులకు,జిల్లా జనసేన నాయకులకు,జిల్లా బిజెపి నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు.నేను రాజకీయాల్లోకి అధికారం కోసం కాకుండా మన కడపను బాగు చేయాలనేసంకల్పంతో వచ్చాను.ఒక వైద్యురాలి భార్యగా,ఒకతల్లిగా,ఒక ఆడబిడ్డగా మన నగర సమస్యలు నాకుతెలుసు.

**మీరు నాకు ఒక్క అవకాశం ఇస్తే..**

– మన కడప – స్వచ్ఛ కడప: ప్రతి వీధి,ప్రతి డివిజన్ పరిశుభ్రంగా ఉంచుతాం.

– మన కడప – సేఫ్ కడప: మహిళలకు, పిల్లలకు రక్షణ కల్పిస్తాం, వీధి దీపాలు,సీసీ కెమెరాలు. – మన కడప – అభివృద్ధి కడప: ఇళ్ల స్థలాలు,పెన్షన్లు,రేషన్ కార్డులు,తాగునీటి సమస్యలు అర్హులందరికీ పరిష్కరిస్తాం.ఏళ్లు తరబడి మన కడప అభివృద్ధికి నిలిచిపోయిన నిధులు,అవినీతి, అరాచకాలకు చరమగీతం పాడదాం.అభివృద్ధి వైపు నడిపిద్దాం.

**అందుకే..** రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి,మీ ఆడబిడ్డ అయిన నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించి కడప అభివృద్ధికి సహకారానికి కడప నగర ప్రజలు ఆశీర్వదించాలని ప్రజలను కోరారు

# మహిషాసుర మర్ధిని దేవిగా అమ్మవారి దర్శనం





రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 18 (నంది పత్రిక): రుద్రవరం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మవారు భక్తులకు 'మహిషాసుర మర్ధిని దేవి' అలంకారంలో దర్శనమిచ్చారు. లోకకంటకుడైన మహిషాసురుడిని సంహరించి ముల్లోకాలను కాపాడిన దుర్గామాత రూపమే ఈ మహిషాసుర మర్ధిని. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు ప్రతీకగా నిలిచే ఈ ఉగ్రరూప ధారిణిని ఆరాధిస్తే శత్రు బాధలు, భయాలు, సకల విఘ్నాలు తొలగిపోయి ధైర్యసాహసాలు, అఖండ విజయాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ ఉత్సవాల్లో భాగంగా ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం, విశేష పూజలు వైభవంగా నిర్వహించారు. సాయంత్రం వేదమంత్రోచ్చారణల మధ్య మహిళలు భక్తిశ్రద్ధలతో లలితా సహస్రనామ కుంకుమార్చనలో పాల్గొన్నారు. అనంతరం కన్నులపండువగా మహా మంగళహారతి జరిపారు. పూజా కార్యక్రమాల అనంతరం విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పవిత్ర వేడుకలో పూజా దాతలతో పాటు ఆర్యవైశ్య సంఘం పెద్దలు, ఆర్యవైశ్య మహిళలు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని దుష్టసంహారిణి అయిన అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# కూటమి అభ్యర్థుల నామినేషన్ల సందడి

### - 48, 49 వార్డుల్లో భారీ ర్యాలీతో నామినేషన్ వేసిన కార్పొరేటర్ అభ్యర్థులు

### నామినేషన్ల కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ

కర్నూల్ సిటీ నంది పత్రిక కూటమి పార్టీ ఆదేశాల మేరకు, పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం నామినేషన్ల కార్యక్రమం ఘనంగా జరిగింది.ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ , టీడీపీ యువ నాయకులు శివ , క్లస్టర్ ఇన్చార్జి జనార్ధన్ ఆచారి ఆధ్వర్యంలో.. 48వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిగా సుతారు రాఘవేంద్ర - 92వ సచివాలయంలో c 49వ వార్డు అభ్యర్థిగా కాసాని మహేష్ గౌడ్ సతీమణి కాసాని శివపార్వతి - 97వ సచివాలయం నందు నాగులకట్ట ఆఫీస్ నుండి భారీ ర్యాలీగా బయలుదేరి నామినేషన్ పత్రాలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్మరి కృష్ణవేణి, 48 వ వార్డు ఇన్చార్జి నాగేశ్వర రావు, టీడీపీ సీనియర్ కార్యకర్తలు ఇమ్మానియేల్, గాంధీ, కల్లు రాముడు, పెద్ద మాధవ స్వామి, జమ్మన్న, ఎన్టీఆర్ నగర్ సోమన్న, జిన్ను సోమన్న,యువ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఈనెల 21 నుండి 23 వరకు ఎంపీటీసీ జడ్పీటిసి నామినేషన్ల స్వీకరణ





రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 18 (నంది పత్రిక): రుద్రవరం మండలంలో ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ఈనెల 21 నుండి 23 వరకు ఎంపీడీవో కార్యాలయం లో నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. ఎండిఓ కార్యాలయం లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుంది. 24వ తేదీ నామినేషన్ల పరిశీలన (స్క్రూటీని ఆఫ్ నామినేషన్స్). 25వ తేదీ నామినేషన్ ఫారంలో ఏవైనా తప్పిదాలు జరిగి నామినేషన్ తిరస్కరణకు గురైతే నామినేషన్ పై అప్పిలు చేసుకోవచ్చు. 26వ తేదీ నామినేషన్ల తిరస్కరణ పై ఎన్నికల అధికారి తుది నిర్ణయం ప్రకటిస్తారు. 27వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం అదే రోజు సాయంత్రం ఎంపీటీసీ జెడ్పీటీసీ పదవులకు పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ఎన్నికల అధికారి నోటీసు బోర్డులో ప్రకటన చేస్తారు. నవంబర్ నెల 3 తేదీ ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల పోలింగ్ నిర్వహణ ఉంటుంది. 4వ తేదీ అవసరమైన చోట ఎన్నికల అధికారి అనుమతితో రీపోలింగ్ నిర్వహిస్తారు. 5వ తేదీ ఎంపిటిసి జడ్పిటిసి ఓట్ల లెక్కింపు ఆ వెంటనే ఫలితాల ప్రకటన గెలిచిన అభ్యర్థులకు ఎన్నికల అధికారిచే ధృవీకరణ పత్రాలు అందజేస్తారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి







## ఎన్నికల నియమావళిని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ప్రతి నిబంధనను తూచా తప్పకుండా అమలు చేయాలి నగదు, మద్యం అక్రమ రవాణా, ఓటర్ల ప్రలోభాలకు అడ్డుకట్ట వేయాలి ఎన్నికల సంసిద్ధతపై అధికారులతో సమీక్షించిన జనరల్ అబ్జర్వర్ జె. వెంకట మురళి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ పి. శ్యామల

**నంద్యాల బ్యూరో, అక్టోబరు 18(నంది పత్రిక):-** స్థానిక సంస్థల ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల ఎన్నికల సంసిద్ధత, ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్ల పురోగతిపై ఎన్నికల జనరల్ అబ్జర్వర్ జె. వెంకట మురళి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ పి. శ్యామల సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి. సూరజ్ ధనుంజయ్, అడిషనల్ ఎస్పీ ఖాదర్ బాషా, సబ్ కలెక్టర్ మనీషా, సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల వివరాలు, ఎన్నికల అధికారులు, నిఘా బృందాల నియామకం తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల జనరల్ అబ్జర్వర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో స్థానిక పరిస్థితులు, భావోద్వేగాలు, ఆధిపత్య పోటీ కారణంగా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇతర జిల్లాల్లో చోటుచేసుకుంటున్న సంఘటనలను పరిగణనలోకి తీసుకొని ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అల్లర్లు, దాడులు, దోపిడీలు వంటి ఘటనలకు ఆస్కారం లేకుండా పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, లైసెన్స్ లేని ఆయుధాలు, అక్రమ ఆయుధాల వినియోగం, పెట్రోల్, కిరోసిన్ వంటి పదార్థాల అక్రమ విక్రయాలు, రవాణాపై నిఘా ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్‌కు 48 గంటల ముందు మద్యం విక్రయాలు నిలిపివేసే నిబంధనను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేయాలని పేర్కొన్నారు. మద్యం ప్రభావంతో నేరాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి సమర్థవంతమైన శిక్షణ, తగిన అవగాహన కల్పించాలని, శిక్షణ కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో పాల్గొనేలా చూడాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో ప్రతి దశను అప్రమత్తంగా పర్యవేక్షిస్తూ, ఎన్నికల సామగ్రి, ఎలక్ట్రానిక్ పరికరాలు, సంబంధిత డేటా భద్రతకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల కదలికలు, అనుమానాస్పద కార్యకలాపాలపై వివిధ మార్గాల ద్వారా సమాచారాన్ని సేకరించి, తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. నగదు పంపిణీ, మద్యం అక్రమ రవాణా, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలను ముందుగానే గుర్తించేందుకు అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ పి. శ్యామల మాట్లాడుతూ, ఎన్నికల వ్యయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన పరిమితులను అభ్యర్థులు తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల ఖర్చులకు సంబంధించిన రోజువారీ నివేదికలను సక్రమంగా పరిశీలిస్తూ, వ్యయ వివరాలను నిరంతరం నమోదు చేయాలని సూచించారు. అనుమానాస్పద బ్యాంకు లావాదేవీలు గుర్తించినప్పుడు సంబంధిత బ్యాంకు అధికారులకు సమాచారం అందించి, అవసరమైన నివేదికలను ఆదాయపు పన్ను శాఖకు పంపించాలని పేర్కొన్నారు. నగదు, మద్యం పంపిణీ లేదా ఇతర అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే సంబంధిత శాఖలు సమన్వయంతో స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫిర్యాదుల కోసం వేచి చూడకుండా, క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షణ చేపట్టి అక్రమాలను ముందుగానే గుర్తించి అడ్డుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ అన్ని శాఖలు సమష్టిగా పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా మాట్లాడుతూ, జిల్లాలో పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా చేపట్టినట్లు తెలిపారు. మున్సిపాలిటీల్లో వార్డులను క్లస్టర్లుగా విభజించి ఎన్నికల అధికారులను నియమించామని, మున్సిపల్ చైర్‌పర్సన్ నామినేషన్ల స్వీకరణకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ స్టేషన్ల గుర్తింపు, ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన గదుల కేటాయింపు, పంపిణీ-రిసెప్షన్-కౌంటింగ్ కేంద్రాల గుర్తింపు వంటి అంశాలపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పగించి, ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి 28 మండలాల్లో 28 జెడ్పీటీసీ స్థానాలు, 28 ఎంపీపీలు, 377 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. గ్రామ పంచాయతీలకు సంబంధించి 489 గ్రామ పంచాయతీలు, 4,920 వార్డుల పరిధిలో ఎన్నికల ఏర్పాట్లు చేపట్టినట్లు వివరించారు. పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నామినేషన్ల ప్రక్రియ పర్యవేక్షణ, నగదు-మద్యం అక్రమ రవాణా నిరోధం వంటి అంశాలపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్బన్, రూరల్ స్థానిక సంస్థల పరిధిలో మొత్తం 34 ఎంసీసీ బృందాలను ఏర్పాటు చేశామని, ప్రతి బృందంలో పంచాయతీరాజ్, రెవెన్యూ, పోలీసు శాఖలకు చెందిన ఒక్కో అధికారి ఉంటారని పేర్కొన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీడియో సర్వైలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాల ద్వారా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరిగేలా ప్రతి అధికారి తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు.

# కూటమి మేయర్ అభ్యర్థి విజయ ప్రత్యూషకు భారీ మెజారిటీ అందించాలి

## కర్నూలు నగర అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించాలి మంత్రి టీజీ భరత్

## మేయర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన విజయ ప్రత్యూష



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు నగర కూటమి మేయర్ అభ్యర్థిగా బరిలో ఉన్న విజయ ప్రత్యూష నామినేషన్ దాఖలు చేశారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తీపాటి నాగరాజు, గౌరు జనార్ధన్ రెడ్డి, బీజేపీ నేత సూర్య, జనసేన నేత అర్షద్ తో కలిసి ఆమె నామినేషన్ వేసారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. విజయ ప్రత్యూష ఉన్నత విద్యావంతురాలని, బీటెక్ పూర్తి చేశారని తెలిపారు. గత ఎన్నికల్లో ఎన్నో కష్టాలను ఎదుర్కొని కార్పొరేటర్‌గా విజయం సాధించిన ఆమె, తన వార్డులో అభివృద్ధి పనుల కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. దివంగత రామకృష్ణ తన వార్డు అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, ఆయన కుమార్తె విజయ ప్రత్యూషకు ప్రజలు ఆశీర్వాదం అందించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం గెలిచిన వార్డుతో సంబంధం లేకుండా కర్నూలు నగరంలోని అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి తెలిపారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులు సజావుగా కొనసాగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరంలోని 68 వార్డుల్లోనూ అభివృద్ధి జరగాలంటే కూటమి మరింత బలపడాలని అన్నారు. 2024 ఎన్నికల్లో కూటమికి ప్రజలు అందించిన మద్దతును మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగించాలని కోరారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించే వారి తీరును ప్రజలు గమనించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కర్నూలు నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరగాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి టీజీ భరత్ తెలిపారు. కూటమిలోని అభ్యర్థుల మధ్య ఏవైనా సమస్యలు ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకుంటామని, నామినేషన్లు, ఉపసంహరణ ప్రక్రియ ముగిసేలోగా సమన్వయంతో అన్ని సమస్యలను పరిష్కరించుకుంటామని చెప్పారు. మేయర్ అభ్యర్థి విజయ ప్రత్యూష మాట్లాడుతూ ప్రజలు తనను తప్పకుండా గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కర్నూలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటానన్నారు.

# డోన్ మున్సిపల్ చైర్మన్ పదవికి కోట్ల సుజాతమ్మ నామినేషన్



**డోన్ నంది పత్రిక, అక్టోబర్ 18**డోన్ మున్సిపల్ చైర్మన్ పదవికి కూటమి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా డోన్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ, కూటమి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. సుజాతమ్మ నామినేషన్ కార్యక్రమానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.నామినేషన్ కార్యక్రమంలో భాగంగా డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కోట్ల సుజాతమ్మ ర్యాలీగా బయలుదేరారు. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొనడంతో ర్యాలీ సందడిగా సాగింది. అనంతరం మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న కోట్ల సుజాతమ్మ అధికారులకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.డోన్ మున్సిపల్ చైర్మన్ పదవికి కూటమి అభ్యర్థిగా సుజాతమ్మ నామినేషన్ దాఖలు చేయడంతో స్థానిక రాజకీయాల్లో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆమె నామినేషన్ కార్యక్రమానికి కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు ప్రకటించాయి. ర్యాలీతో పట్టణంలో రాజకీయ వాతావరణం వేడెక్కగా, మున్సిపల్ ఎన్నికల సందడి మరింత పెరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ రేణుక, ఫణిరాజ్, లక్కసాగరం లక్ష్మిరెడ్డి, వలసల రామకృష్ణ, భాస్కర్ నాయుడు, శ్రీనివాస్ యాదవ్, ఓం ప్రకాష్‌తో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఆఖరి ఘట్టం సజావుగా పూర్తి.

## కర్నూలు నగరంలో విస్తృతంగా పర్యటించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సమస్యాత్మక కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు.



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ చివరి రోజైన ఆదివారం ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ క్షేత్రస్థాయిలో పర్యటించి నామినేషన్, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.ముందుగా ఆరోరా నగర్‌లో ఏర్పాటు చేసిన రెండు నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసి, భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం వీకర్ సెక్షన్ కాలనీ (రెండు ట్యాంకుల వద్ద)లోని స్వర్ణ లక్ష్మీపురం పేట సచివాలయం నామినేషన్ కేంద్రాన్ని, మరియు హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి భద్రతా చర్యలను సమీక్షించారు.చివరగా వెంకటరమణ కాలనీలోని మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి నామినేషన్ల దాఖలు ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల నియమ నిబంధనలను పక్కాగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీల్లో ఎస్పీ తో పాటు కర్నూలు డీఎస్పీ రాఘవేంద్ర, స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసూదన్ రావు, కర్నూలు ఫోర్త్ టౌన్ సీఐ విక్రమసింహ, త్రీ టౌన్ సీఐ శేషయ్య, సంబంధిత ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఎంపిక పై పార్టీల కసరత్తు

**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 18:** ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికలకు సంబంధించి సోమవారం నోటిఫికేషన్ వెలువడుతూ ఉండటంతో అభ్యర్థులను ఎంపిక చేసేందుకు గాను రెండు పార్టీలు దృష్టిసారించాయి. మూడు రోజులపాటు మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ముగియడంతో, ప్రస్తుతం ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికలలో ఆసక్తి కనపరుస్తున్న నాయకుల జాబితాలను పరిశీలించే పనిలో పడ్డారు. వారం రోజుల క్రితమే తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఎంపీటీసీ జడ్పీటిసి స్థానాలకు ఆశవాహులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మండల పరిషత్తు అధ్యక్ష స్థానం బీసీ మహిళలకు కేటాయించగా, జడ్పీటిసి స్థానం జనరల్ కు కేటాయించారు. మండల పరిషత్ అధ్యక్ష పదవిని దక్కించుకునేందుకు రెండు గ్రామాలకు చెందిన నాయకులు పోటీ పడుతూ ఉండటం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో ఎన్నికలలో ఎంత ఖర్చయినా పెట్టేందుకు వెనుకాడ బోమని ఇద్దరు నాయకులు పేర్కొంటూ ఉండటంతో ఎంపిక విషయం ఉత్కంఠ రేపుతూ ఉంది. ప్రత్యేకించి ప్రస్తుతం జరగబోయే ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశించడంతో, అభ్యర్థుల ఎంపిక విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించడంలో తెలుగుదేశం పార్టీ దృష్టి సారించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఎన్నికలలో ఆ పార్టీ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలను ఏకగ్రీవంగా ఎంపిక చేసుకుంది. ఈ పద్ధతిలో కాకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి గ్రామాలలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని గట్టిగా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. గ్రామాలలో జరిగిన అభివృద్ధి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు తమకు కచ్చితంగా మద్దతు తెలిపే అవకాశం ఉంటుందని తెలుగుదేశం పార్టీ గట్టిగా విశ్వసిస్తూ ఉంది. ఈ మేరకు బండి ఆత్మకూరు , మహానంది మండలాలకు చెందిన గ్రామస్థాయి, మండల స్థాయి నాయకులను అందరితో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదివారం రాత్రి తన స్వగ్రామమైన వేల్పనూరులో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికలలో కార్యకర్తలు నాయకులు అనుసరించాల్సిన పద్ధతులపై వారికి దిశా నిర్దేశం చేశారు. మరోవైపు ఎం పి టి సి జెడ్పిటిసి అభ్యర్థులను ఎంపిక చేసేందుకు గాను వైసీపీ పార్టీ రహస్య సమాలోచనలను నిర్వహిస్తూ ఉంది. గ్రామాలలో గ్రామస్థాయి నాయకులందరూ కలిసి తమ అభ్యర్థులను ఎంపిక చేసుకొని ఒక నిర్ణయానికి రావాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కార్యకర్తలకు సూచించినట్లుగా తెలుస్తోంది. ఆ దిశగా గ్రామస్థాయి నాయకులందరూ రహస్యంగా తమ అభ్యర్థులను ఎంపిక చేసుకునే విషయంలో తలమునకులవుతూ ఉన్నారు. సోమవారం నంద్యాలలో బండి ఆత్మకూరు మహానంది మండలాలకు చెందిన కార్యకర్తలను నాయకులను రప్పించుకొని సమావేశం నిర్వహించిన అనంతరం జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులను ప్రకటించాలని ఆ పార్టీ నిర్ణయించుకున్నట్లుగా సమాచారం అందుతూ ఉంది.

# తెల్లపాడు ఎంపీటీసీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ తరపున తప్పెట నాగయ్య పోటీ

**కలసపాడు అక్టోబర్ 18 (నంది పత్రిక ):** వైఎస్సార్ కడప జిల్లా కలసపాడు మండలం తెల్లపాడు గ్రామ పంచాయతీ ఎంపీటీసీ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తప్పెట నాగయ్య పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా తనకు కేటాయించిన ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. ప్రజల ఆదరాభిమానాలతో విజయం సాధించేందుకు సహకరించాలని తప్పెట నాగయ్య కోరారు.



# హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మందగమనం.. తగ్గిన ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు!

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ జోరుకు సెప్టెంబర్ నెలలో కాస్త బ్రేకులు పడ్డాయి. గృహాలకు సంబంధించిన ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ల సంఖ్యలో గత ఏడాదితో పోలిస్తే గణనీయమైన తగ్గుదల నమోదైంది. అయితే, కోటి రూపాయలకు పైబడిన ప్రీమియం ఇళ్ల సెగ్మెంట్ మాత్రం స్థిరమైన డిమాండ్‌తో మార్కెట్‌కు కొంత ఊరటనిచ్చింది.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా, తెలంగాణ ప్రభుత్వ రిజిస్ట్రేషన్ల శాఖ డేటాను విశ్లేషించి ఈ వివరాలను వెల్లడించింది. దీని ప్రకారం, 2026 సెప్టెంబర్‌లో హైదరాబాద్ (హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలు కలిపి) పరిధిలో 5,620 నివాస గృహాల రిజిస్ట్రేషన్లు జరిగాయి.

# శ్రీలక్ష్మీ నరసింహ స్వామికి 550 గ్రాముల వెండి శఠగోపం సమర్పణ



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 18, నంది పత్రిక** బెంగళూరు ఇస్కాన్‌కు చెందిన మధు పండిట్ బృందం, అహోబిలం శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారికి 550 గ్రాముల వెండి శఠగోపాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ వెండి శఠగోపాన్ని దేవస్థానం ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలాచార్యులు, మనియార్ సౌమ్యనారాయణ స్వామివారికి అందజేశారు.

# ఓటర్ మహాశయులారా డబ్బు ఉన్న పార్టీల వలలో పడకండి సిపిఐ పార్టీ అభ్యర్థుల విజ్ఞప్తి





**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో ఆదివారం 17, 21,27,51,62 వార్డులలో సిపిఎం కాంగ్రెస్ వామపక్ష పార్టీలు బలపరిచిన సిపిఐ పార్టీ అభ్యర్థులు ఆదివారం నామినేషన్ వేయడం జరిగినది ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కే రామాంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ జరిగే ఎన్నికల లో దాదాపు 68 వార్డులు ఎన్నికలు జరుగుతున్నాయి ఈ వార్డుల సమస్యల పరిష్కారం కోసం ఈ వార్డులలో ఉన్న సమస్యల పైన గత మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలన విభాగం ఒక్క రోజైనా పేద, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన మాట్లాడినటువంటి దాఖలాలు ఎక్కడా కనపడలేదు కావున కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులు గెలవడం ద్వారా కనీసం ప్రజల సమస్యల పైన గళం విప్పడానికి ఉపయోగపడుతుందని నగర ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి డబ్బున్న పార్టీల నాయకుల వలలో పడవద్దు అని మన ఓటే మన సమస్య పరిష్కారానికి నాంది కావాలని విజ్ఞులైన ఓటర్ మహాశివులు ఆలోచన చేసి ప్రజల కోసం ఎవరైతే పని చేస్తారో వారిని గెలిపించడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని

ఈ సందర్భంగా రామాంజనేయులు ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులు గెలవడం ద్వారా కర్నూల్ నగర సమగ్ర అభివృద్ధి కోసం పోరాటం చేయడమే కాదు పరిష్కారం చేసే దానికోసం పోరాటం చేస్తారు కర్నూలు నగరంలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య మంచినీటి సమస్య అండర్ డ్రైనేజీ సమస్య హంద్రీ వరద నివారణ గోడ రెండవ సమ్మర్ స్టోరీస్ ట్యాంకు నిర్మాణం కోసం కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు గెలిచిన తర్వాత పాలక మండలి నందు తీర్మానం చేయించి ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని వారన్నారు రామాంజనేయులు అన్నారు నగరంలోని

17వ వార్డుకి సిపిఐ పార్టీ తరపున
ఎస్ గిడ్డమ్మ
21 వార్డుకు చింతల రామాంజలి
27వ వార్డుకు సిపిఐ పార్టీ నగర కార్యదర్శి
పి రామకృష్ణారెడ్డి
51వ వార్డుకు సిపిఐ అభ్యర్థిగా జి .శ్రీకాంత్ 62వ వార్డుకు దాదేపోగు నల్లన్న పోటీ చేయడం జరిగినది ఈ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజల సమస్యలను పాలక మండలి లో వినిపించడానికి ఉపయోగపడుతుందని పేదల సమస్యలు పరిష్కారం కావడానికి కృషి చేస్తామని కావున కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించాలని రామాంజనేయులు విజ్ఞప్తి చేశారు

ఈ నామినేషన్ కార్యక్రమాలలో సిపిఐ సీనియర్ నాయకులు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు శ్రావణి రెడ్డి నగర సహాయ కార్యదర్శి సి మహేష్ డి శ్రీనివాసరావుజి చంద్రశేఖర్ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు బిసన్న భారతి భద్ర కుమారు ఈశ్వర్ చింతల కుమార్ వెంకటేశు కిట్టు అశోకు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగస్వామి వీరేష్ యువజన సమాఖ్య నగర అధ్యక్షులు నాగరాజు ప్రజానాట్యమండలి నగర నాయకులు డబ్బు మాణిక్యం అశోకు ప్రసాదు మల్లీ శాఖా కార్యదర్శులు మరియు పార్టీ కార్యకర్తలు నామినేషన్ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# ఆదోనిలో నాగమణి నామినేషన్‌కు కూటమి నేతల భారీ మద్దతు!

### ఐక్యతను చాటిన టీడీపీ, కూటమి నాయకులు.. అగ్రనేతల సమక్షంలో నామినేషన్ కార్యక్రమం
### నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆదోని మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి నాగమణి నామినేషన్ కార్యక్రమం కూటమి నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీతో పాటు కూటమి నాయకులు హాజరై నాగమణికి తమ మద్దతు ప్రకటించారు. పలువురు ముఖ్య నాయకుల హాజరుతో నామినేషన్ కార్యక్రమం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఆదోని అబ్జర్వర్ కేశవరెడ్డి పాల్గొన్నారు.

అలాగే టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, భాస్కర్ రెడ్డి, ఉమ్మి సలీం, సాదీ రావుఫ్, శ్రీకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యనారాయణ, మారుతి నాయుడు, బసాపురం రామస్వామి, వెంకటేష్ చౌదరితో పాటు పలువురు కూటమి నాయకులు హాజరయ్యారు. కూటమి ముఖ్య నాయకుల భాగస్వామ్యం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నాగమణి నామినేషన్‌కు నాయకులు తరలిరావడంతో కూటమి శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది. నాయకుల సమక్షంలో నామినేషన్ కార్యక్రమం నిర్వహించగా, పార్టీ శ్రేణులు కూడా పాల్గొన్నారు. కూటమి నాయకుల సమష్టి భాగస్వామ్యంతో ఆదోని మున్సిపల్ చైర్‌పర్సన్ నామినేషన్ కార్యక్రమం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రిహార్సల్స్ ర్యాలీ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 21వ తేదీ నుంచి నెలాఖరు వరకు నిర్వహించనున్న సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదివారం కర్నూలు నగరంలో పోలీసులతో రిహార్సల్స్ ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా , ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ ల పర్యవేక్షణలో కొండారెడ్డి బురుజు వద్ద ప్రారంభమైన ఈ రిహార్సల్స్ ర్యాలీ కంట్రోల్ రూమ్ మీదుగా జిల్లా పోలీస్ కార్యాలయం వరకు సాగింది. దేశ రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు నారాయణ, జావేద్‌తో పాటు పోలీసు సిబ్బంది, ట్రైనీ పోలీసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 34వ వార్డు బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన చింతలపల్లి రామకృష్ణ

### ప్రజాసేవలో రామకృష్ణ కృషి అభినందనీయం: జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 34వ వార్డు (కృష్ణా నగర్) నుంచి కార్పొరేటర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసి, కూటమి తరఫున భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థిగా బరిలో నిలిచిన చింతలపల్లి రామకృష్ణ కి టీడీపీ రాష్ట్ర నాయకులు అర్జా రామకృష్ణ, జనసేన నంద్యాల పార్లమెంట్ నిర్వాహక దళ్ సభ్యులు నల్లగట్ల పవన్ కుమార్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ కొట్టే చెన్నయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాస్ కలసి అభినందనలు తెలిపారు. ఆదివారం కర్నూలులోని కృష్ణా నగర్‌లో ఉన్న చింతలపల్లి రామకృష్ణ స్వగృహం నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వారు ర్యాలీగా వెళ్లి రామకృష్ణను అభినందించి, ప్రజాసేవలో ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చింతలపల్లి రామకృష్ణ మృదుస్వభావి, స్నేహశీలి, విద్యావేత్తగా, సామాజిక సేవా గుణం కలిగిన వ్యక్తిగా ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కృష్ణా నగర్ అభివృద్ధి, సంక్షేమం, స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం కృషి చేశారని కొనియాడారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు, శానిటేషన్ సిబ్బందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారని తెలిపారు. అలాగే తారక రామ నగర్ రైల్వే అండర్‌పాస్ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేయడం ఆయన సామాజిక బాధ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. పేద ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపే వ్యక్తి చింతలపల్లి రామకృష్ణ అని ప్రశంసించారు. ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి పట్ల అంకితభావంతో పనిచేసే ఆయన సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాణ్యం నియోజకవర్గ నిర్వాహక దళ్ సభ్యుడు బత్తుల గంగాధర్, అలిశెట్టి కిరణ్ కుమార్, వివిధ పార్టీల, సంస్థల నాయకులు చింతలపల్లి రామ్ మోహన్, వడ్ల శ్రీకాంత్, కోనేటి వెంకటేశ్వర్లు, కందనోలు గురు ప్రసాద్, శ్రీనివాస బోస్, కామిని వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి శ్రీనివాస రెడ్డి, జానకి శ్రీనివాసులు, డాక్టర్ ప్రేమ్ కుమార్, తుళువ గోపాల్, ముక్కమళ్ల మురళి మోహన్, గౌతమ్ కృష్ణ, గిరి బాబు, దాదిరెడ్డి ప్రేమ్ కుమార్, దాదిరెడ్డి ప్రభాకర్, యర్రంశెట్టి చరణ్ తేజా, యర్రంశెట్టి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి అండగా పూర్వ విద్యార్థులు

### వెంకట రాముడు తల్లికి రూ.5 వేల ఆర్థిక సహాయం



**డోన్ నంది పత్రిక** స్నేహానికి మరణం లేదని, కష్టకాలంలో అండగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని పాఠశాల పూర్వ విద్యార్థులు నిరూపించారు. 20002001 విద్యా సంవత్సరంలో పాఠశాలలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు వెంకట రాముడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. వెంకట రాముడు మృతితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయన తల్లికి పూర్వ విద్యార్థులంతా కలిసి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆపద సమయంలో కుటుంబానికి కొంతైనా అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు స్నేహితులు తెలిపారు. చదువుకునే రోజుల్లో ఏర్పడిన స్నేహబంధాన్ని నేటికీ కొనసాగిస్తూ, తమతో చదువుకున్న మిత్రుడు మరణించినప్పటికీ అతని కుటుంబాన్ని ఆదుకోవడం పలువురి ప్రశంసలు అందుకుంది. స్నేహితుడి కుటుంబానికి తోడుగా నిలవడం తమ బాధ్యతగా భావించి ఈ సహాయం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య, సుధాకర్ యాదవ్, శ్రీనివాసులు, వలి, శివకుమార్ ఇతర పూర్వ విద్యార్థులు, స్నేహితులు పాల్గొన్నారు.

# కేపియస్ కార్పొరేటర్ అభ్యర్థి నామినేషన్ దాఖలు

### నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కెపిఎస్ అధ్యక్షులు శ్రీహర్ష



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల్లో కర్నూలు ప్రగతి సమితి (కేపియస్) బలపరిచిన 63వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఎం. నాగమణి నామినేషన్ దాఖలు చేశారు. ఆదివారం రోజా స్ట్రీట్‌లోని 123వ స్వర్ణ వార్డు కార్యాలయంలో 6కేపియస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్షతో కలిసి 62, 63, 64, 65వ వార్డుల రిటర్నింగ్ అధికారి విజయానంద్‌కు నాగమణి నామినేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ.. జిల్లా తాగునీరు, సాగునీటి సమస్యల పరిష్కారం, పరిశ్రమల స్థాపన, ఉపాధి అవకాశాల కల్పనలకు ప్రధాన పరిష్కార మార్గమైన గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకు కర్నూలు ప్రగతి సమితి ఎంతగానో పోరాటాలు చేస్తోందని తెలిపారు. తమ ఉద్యమాలకు తాము బలపరిచిన అభ్యర్థుల గెలుపుతో ప్రభుత్వాలకు కనువిప్పు కలుగుతుందని పేర్కొన్నారు. 63వ వార్డు అభ్యర్థి భర్త, దివంగత బాబు సీనియర్ జర్నలిస్టుగా కేపియస్ పోరాటాలకు ఎంతగానో సహకరించారని, ఆయన కుటుంబానికి కేపియస్ సంపూర్ణ మద్దతు ఇస్తోందని శ్రీహర్ష ప్రకటించారు.

# అక్టోబర్ 19న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ యస్ ) కార్యక్రమం రద్దు

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 19వ తేదీ సోమవారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికలు మరియు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండటంతో పోలీసు అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున కర్నూలు జిల్లా కేంద్రంలో నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీ ఆర్ యస్ ) కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి, సోమవారం కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయానికి రావద్దని ఎస్పీ సూచించారు. జిల్లా ప్రజలు, ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# 44 వార్డ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా యువ న్యాయవాది సుహైల్ రానా నామినేషన్ దాఖలు చేశారు.



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 18 ( నంది పత్రిక )**నంద్యాల పట్టణం 44 వార్డ్ వైసిపి అభ్యర్థి సుహైల్ రానా మాట్లాడుతూ, మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి ఆశీస్సులతో, మాజీ శాసనసభ్యులు శిల్పా రవి రెడ్డి ఆదేశాలతో, మైనార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ నౌమాన్ , మాజీ కో-ఆప్షన్ సభ్యులు సలాముల్లా మియ్య , మాజీ కౌన్సిలర్ తమీమ్ సహకారంతో 44వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. పెద్దల ఆశీస్సులు, నాయకుల సహకారం తనకు ప్రోత్సాహాన్నిచ్చాయని రానా పేర్కొన్నారు, 44వ వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం,ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. యువ న్యాయవాదిగా ప్రజా సమస్యలపై అవగాహనతో, ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధి కోసం కృషి చేయాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నట్లు సుహైల్ రానా పేర్కొన్నారు. 44వ వార్డు ప్రజల ఆశీస్సులు వైస్సార్సీపీ జెండా ఎగరవేస్తామని ప్రజా సమస్యల పరిష్కారం తన లక్ష్యం పని చేస్తామని ఆయన తెలిపారు.

# 53వ మున్సిపల్ వార్డుకు కూటమి అభ్యర్థిగా చంద్రశేఖర్ నామినేషన్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగర పాలక సంస్థ ఎన్నికల్లో భాగంగా 53 వ మున్సిపల్ వార్డు కూటమి అభ్యర్థిగా కురువ చంద్రశేఖర్ నామినేషన్ దాఖాలు చేశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి కూటమి అభ్యర్థిగా అవకాశం కల్పించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు, కే.డి.సీ.సీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇక ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తనను కార్పొరేటర్ గా గెలిపిస్తాయని తెలిపారు.

# బద్వేల్లో విలేకరులపై దాడి.. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన మీడియా ప్రతినిధులు!

### విలేకరుల మొబైల్ ఫోన్లు లాక్కున్నారంటూ ఆరోపణలు.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**బద్వేల్, అక్టోబర్ 18 (నంది పత్రిక):** బద్వేల్లో విలేకరులపై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ మీడియా ప్రతినిధులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియా ప్రతినిధులపై దాడులకు పాల్పడటం, విధి నిర్వహణలో అడ్డంకులు సృష్టించడం ఆందోళనకరమని విలేకరులు పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తూ వార్తా కవరేజీ చేస్తున్న మీడియా ప్రతినిధుల పట్ల కొందరు దౌర్జన్యంగా వ్యవహరించారని, వారి మొబైల్ ఫోన్లను లాక్కొని తమ వద్ద ఉంచుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఆగ్రహం వ్యక్తం చేసిన విలేకరులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు ఇలాంటి పరిస్థితులు ఎదురుకావడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**విలేకరులకు రక్షణ కల్పించాలి** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత అని విలేకరులు పేర్కొన్నారు. ప్రజా సమస్యలు, స్థానిక పరిణామాలు, అధికారుల స్పందనను ప్రజలకు తెలియజేయడానికి వెళ్లిన సమయంలో మీడియా ప్రతినిధులపై దాడులకు పాల్పడటం, వారి వార్తా సేకరణకు ఆటంకం కలిగించడం భావప్రకటనా స్వేచ్ఛకు, పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించే పరిణామాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత పోలీసు అధికారులు తక్షణమే స్పందించి, బాధిత విలేకరుల నుంచి ఫిర్యాదు స్వీకరించి, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని వారు కోరారు. దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని విచారించి, తప్పు చేసినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**లాక్కున్న మొబైల్ ఫోన్లు తిరిగి అప్పగించాలి**

విలేకరుల నుంచి తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్న మొబైల్ ఫోన్లను వెంటనే తిరిగి అప్పగించాలని మీడియా ప్రతినిధులు కోరారు. ఆ ఫోన్లలో వార్తా సేకరణకు సంబంధించిన సమాచారం, వీడియోలు, ఇతర ఆధారాలు ఉండే అవకాశం ఉన్నందున వాటిని భద్రంగా తిరిగి అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఘటనకు సంబంధించిన వీడియోలు, ప్రత్యక్ష సాక్షుల వివరాలు తదితర ఆధారాలను సేకరించి విచారణ చేపట్టాలని సూచించారు.



**న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం**

విలేకరులపై దాడి ఘటనను సంబంధిత అధికారులు తేలికగా తీసుకోకుండా బాధితులకు న్యాయం చేయాలని ఆందోళనకారులు కోరారు. జర్నలిస్టులు ఎలాంటి భయం లేకుండా తమ విధులు నిర్వహించేందుకు తగిన రక్షణ కల్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బద్వేల్లో చోటుచేసుకున్న ఈ ఘటనపై పోలీసు శాఖ, సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. విలేకరులపై దాడి జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడంతో పాటు మీడియా స్వేచ్ఛను, జర్నలిస్టుల భద్రతను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# కూటమి ప్రభుత్వం తోనే సంక్షేమం అభివృద్ధి

### 47 వ డివిజన్ కు టిడిపి అభ్యర్థిగా రెడ్డి గారి తిరుమలేశ్వర్ రెడ్డి నామినేషన్



**కర్నూలు సిటీ నంది పత్రిక** టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సీనియర్ నాయకుడు టిడిపి నందికొట్కూరు ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి ఆశీస్సులతో యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి సహకారంతో 47 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా కూటమి మద్దతుతో టిడిపి నుంచి రెడ్డి గారి సినిమాలేశ్వర్ రెడ్డి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం చేస్తూ మంచి పాలన అందిస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల పర్యవేక్షణకు అబ్జర్వర్ల నియామకం

**జనరల్ అబ్జర్వర్ జె. వెంకట మురళి, ఐఏఎస్ - 7815959526**

**ఎన్నికల వ్యయ పరిశీలకురాలు పి. శ్యామల, ఐఎఫ్ఎస్ - 9440810075**



**నంద్యాల బ్యూరో, అక్టోబరు 18(నంది పత్రిక):-** నంద్యాల జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల పర్యవేక్షణకు జనరల్ అబ్జర్వర్గా జె. వెంకట మురళి, ఐఏఎస్, ఎన్నికల వ్యయ పరిశీలకురాలిగా పి. శ్యామల, ఐఎఫ్ఎస్ నియమితులైనట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికల నిర్వహణను జనరల్ అబ్జర్వర్ పర్యవేక్షిస్తారని, అభ్యర్థుల ఎన్నికల వ్యయాలు, నిర్దేశిత పరిమితులు, వ్యయ రికార్డుల పరిశీలనను ఎన్నికల వ్యయ పరిశీలకురాలు పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన అవసరమైన సమాచారం, ఫిర్యాదుల కోసం సంబంధిత అబ్జర్వర్లను వారి మొబైల్ నంబర్ల ద్వారా సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

# కార్పొరేటర్ గా గెలిపిస్తే అభివృద్ధికి కృషి

### 35వ డివిజన్ కార్పొరేటర్ గా బేతం శ్వేత నామినేషన్



**కర్నూలు సిటీ నంది పత్రిక** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా అధ్యక్షులు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు ఇన్చార్జి, సీనియర్ నాయకులు గౌరు వెంకట రెడ్డి ఆశీస్సులతో యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి సహాయ సహకారాలతో 35 వ డివిజన్ ప్రజల ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా విద్యాధికురాలు బేతం శ్వేత నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా బేతం శ్వేత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ 50 శాతానికి పైగా సీట్లు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఎంబీఏ చదివి విద్యావంతురాలైన మీ ఇంటి బీసీ ఆడ బిడ్డ గా ఆశీర్వదించాలని కోరారు. బేతం శ్వేత అను నేను వార్డు అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు వార్డు ప్రజలందరూ తమ మూల్యమైన ఓటును వేసి వేయించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు

# కర్నూలు మేయర్ పీఠం వైఎస్సార్సీపీదే.. విజయం మాదే!

### కూటమి నేతలు పోటీని తట్టుకోలేక దాడులకు పాల్పడుతున్నారు: ఎస్వీ విజయ మనోహరి



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు నగర మేయర్ పీఠాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్పకుండా కైవసం చేసుకుంటుందని వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి ధీమా వ్యక్తం చేశారు. ప్రజల మద్దతు వైఎస్సార్సీపీకే ఉందని, స్థానిక ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆదివారం కర్నూలు నగరంలోని జోహరాపురం 23వ వార్డు వైఎస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి రమణ , 57వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఎం లక్ష్మి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ అభ్యర్థి యం . సుశీలతో పాటు వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్వీ విజయ మనోహరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని, సూపర్ సిక్స్ హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా పోటీ చేసి గెలవాల్సిన కూటమి నేతలు, వైఎస్సార్సీపీ అభ్యర్థులను అడ్డుకునేందుకు దాడులకు పాల్పడుతూ భయాందోళన వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రత్యేక జీవోల ద్వారా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేయాలని చూడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి! చంద్రబాబు ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని ఖూనీ చేస్తోందని ఎస్వీ విజయ మనోహరి విమర్శించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు వెనక్కి తగ్గబోరని స్పష్టం చేశారు. ప్రజల సంపూర్ణ మద్దతుతో కర్నూలు మేయర్ పీఠాన్ని వైఎస్సార్సీపీ కైవసం చేసుకుంటుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కరాటే పోటీలో రాణించాలి : బిసి రాజారెడ్డి

### జిల్లా కరాటే వుషు జట్టుకు నాలుగు స్వర్ణ పతకాలు

### జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను సత్కరించిన బి.సి. రాజా రెడ్డి



**బనగానపల్లె అక్టోబర్ 18నందిపత్రిక** జాతీయ స్థాయి కరాటే వుషు పోటీలో రాణించి బనగానపల్లె ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు బిసి రాజారెడ్డి అన్నారు. 12వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంతర్ జిల్లాల వుషు ఛాంపియన్షిప్2026లో నంద్యాల జిల్లా వుషు జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి నాలుగు బంగారు పతకాలను సాధించింది. ఈ పోటీల్లో జూనియర్ సాండా విభాగంలో కె. సాయి చరణ్ తేజ (-45 కేజీలు), సీనియర్ మహిళల ట్రెడిషనల్ విభాగంలో టి. దివ్య, సీనియర్ పురుషుల సాండా విభాగంలో ఎస్. మహమ్మద్ ఉమర్ (-80 కేజీలు), డి. కల్యాణ్ బాబు (-85 కేజీలు) స్వర్ణ పతకాలు సాధించారు. ఈసందర్భంగా జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించిన వారిని బిసి ఆదివారం రాజారెడ్డి సత్కరించి అభినందించారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా వారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు ప్రేరణ లభిస్తుందని అన్నారు. ఈ విజయానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ వుషు సంఘం అధ్యక్షులు ఆదిశేషు మామిళ్లపల్లి, ప్రధాన కార్యదర్శి బి. నరసింహారావు, నంద్యాల జిల్లా వుషు సంఘం అధ్యక్షులు డి. కల్యాణ్ బాబులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో నంద్యాల జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించేలా కృషి చేస్తామని డి. కల్యాణ్ బాబు తెలిపారు. క్రీడాకారుల విజయానికి తోడ్పడిన కోచ్లు, తల్లిదండ్రులకు బిసి రాజారెడ్డి అభినందనలు తెలిపారు.

# ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ పై ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు.

**ఎన్నికల విధుల నిర్వహణలో ఉన్న మీడియాపై దుర్భాషలు.**

**ఎన్నికల అధికారులు, సిబ్బందిపై పెత్తనం.**

**మీడియాపై కక్ష సాధింపులు.**

**పరువు నష్ట ధావా వేస్తానని పాత్రికేయులకు ఫోన్లో వార్నింగ్.**

**డి.ఎస్.పి పై చట్టపరమైన చర్యలకు ఆత్మకూరు మున్సిపల్ వినతి పత్రం.**



**నంది పత్రిక ఆత్మకూరు** నంద్యాల జిల్లా పోలీస్ సబ్ డివిజనల్ అధికారి రామాంజి నాయక్ పై రాష్ట్ర ఎన్నికల అధికారికి ఆత్మకూరు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంఘం, యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘాలు ఫిర్యాదు చేశాయి ఈ మేరకు మునిసిపల్ కమిషనర్, ఎన్నికల అధికారి బేబీకి యూనియన్ ఫిర్యాదు తో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. నామినేషన్ల చివరి రోజు విధి నిర్వహణలో ఉన్న మీడియాను మధ్యాహ్నం భోజనానికి మున్సిపల్ కార్యాలయానికి రావలసిందిగా కమిషనర్ కోరారు. కార్యాలానికి వెళ్లిన మీడియాను చూసిన డిఎస్పి వీరిని ఎవరు పిలిచారు.. ఎందుకు వచ్చారు.. ఎలా వచ్చారు అంటూ ఫైర్ అయ్యాడు. 144 సెక్షన్ అమలులో ఉన్నప్పుడు మీడియాను ఎలా ఆహ్వానిస్తారని ఎన్నికల అధికారి పైనే కోపడ్డారు ఈ సంఘటనకు ఎన్నికల సిబ్బంది, సదరు అధికారి దిగువ స్థాయి అవాక్కయ్యారు.

**డి.ఎస్.పి అవమానించడంతో మీడియా అప్పటినుంచి బయటకు వచ్చింది.**

గత మూడు రోజుల నుంచి ఆత్మకూరు ఉద్దేశపూర్వకంగా మీడియాను టార్గెట్ చేసి ఆంక్షలు విధించడంపై జర్నలిస్టు సంఘాలు ఆగ్రహిస్తున్నాయి. అయినవారికి ఆకుల్లో .. కాని వారికి కంచాల్లో అనే సామెతలా నామినేషన్ల రాజకీయ పార్టీలపై వివక్ష చూపుతున్నారని పలువురు నామినేషన్ దాఖలు అభ్యర్థులు మీడియా ఎదుట వాపోయారు.

ఆత్మకూరు డిఎస్పి ఫోన్లో బూతు పురాణం అంశంపై మీడియాలో వరుస కథనాలు ప్రసారమయ్యాయి. ఈ క్రమంలో ఆత్మకూరు డిఎస్పి మీడియాపై కక్ష పెంచుకొని స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో ఉన్న పాత్రికేయులను భోజనం విషయంలో అవమాన సంఘటనపై డిఎస్పి పై చిటపటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్కు, హోం సెక్రటరీ, డిజిపి, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేశారు. ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ పై చర్యలు తీసుకొనకపోతే రెండు తెలుగు రాష్ట్రాల జర్నలిస్టు యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్ ఆందోళన కార్యక్రమాన్ని సంఘ ప్రతినిధులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు



ANDHRA PRADESH UNION OF WORKING JOURNALISTS - SRISAILAM



# ఆళ్లగడ్డలో 186 నామినేషన్లు దాఖలు

### మున్సిపల్ కమిషనర్ పి కిషోర్

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 18, నంది పత్రిక** ఆళ్లగడ్డ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు ముగింపు రోజు ఆదివారానికి మొత్తం 186 వార్డు మెంబర్లకు పలు పార్టీల నుండి నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ కిషోర్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొదటి రోజు 2, రెండవ రోజు 81, మూడవరోజు 103, మొత్తం 186 నామినేషన్లు రావడం జరిగిందన్నారు. అలాగే మున్సిపల్ చైర్మన్ స్థానానికి సంబంధించి మొత్తం ఐదు నామినేషన్లు రావడం జరిగిందని తెలిపారు. సోమవారం నామినేషన్ల పరిశీలన ఘట్టం ఉంటుందని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు పోలింగ్ నిర్వహణకు కూడా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



# వైఎస్సార్ పార్టీలోకి రావాలని యువత ఆలోచిస్తుంది.

### నామినేషన్ పూర్తి..ఇద్దరు వైసిపి లో చేరిక శుభసూచకం.

### వైసిపి పార్టీలో చేరి ..14 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా అక్బర్ హుస్సేన్.



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 18 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో నామినేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఇద్దరు వైసిపి పార్టీలో చేరడం పార్టీకి శుభసూచకం అని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక 14 వ వార్డుకు చెందిన అక్బర్ హుస్సేన్ మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడీ సమక్షంలో వైసిపి కండువాను కప్పుకున్నారు. ఈ సందర్భంగా శిల్పా రవి మాట్లాడుతూ వైసిపి పార్టీలో చేరడానికి యువత ముందుకు వస్తుందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే ఇద్దరు వైసిపి పార్టీలో చేరడం శుభసూచకం అన్నారు. వైసిపి పార్టీలో ప్రస్తుతం ఉన్నవారు చిన్నా, పెద్ద ఆమె తారతమ్యం లేకుండా ఓ కుటుంబంలా ప్రజా సేవ చేస్తూ పార్టీ బలోపేతం కు కృషిచేస్తున్నామని అన్నారు. అక్బర్ హుస్సేన్ లాంటి యువకులు భారీ సంఖ్యలో వైసిపి పేరులో చేరడంతో వైసిపి కుటుంబసభ్యుల మాదిరి ఆదరిస్తాం అన్నారు. నంద్యాల పట్టణం లోని అన్ని వార్డుల్లో వైసిపి జండా ఎగురవేయాలని కోరారు. అక్బర్ హుస్సేన్ మాట్లాడుతూ యువతకు వైసిపి పార్టీ లో చేరడానికి ఉత్సాహం చూపిస్తున్నారని అన్నారు. మాస్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు దాదాపు 200 మంది పార్టీలో చేరనున్నారు. శిల్పా రవి మా పై నమ్మకంతో 14 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రకటించారని, ఆయన కు ఈ వార్డు లో గెలిచి బహుమతి ఇస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో టైలర్ శివ, దేవక్క, గురునాథ్ బాబు, కాల్వ నాగరాజు, రఘు, నాభి రసూల్ రసూల్, కోడి రమణయ్య, సుబ్రమణ్యం, మాలిక్, నూర్, అంజి తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు కార్పొరేషన్ కార్పొరేటర్ అభ్యర్థులకు బి ఫారాలు అందజేత



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరపాలక సంస్థకు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయు కార్పొరేటర్ అభ్యర్థులుగా 24 మంది కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారు. వారికి మాజీ మంత్రివర్యులు ఏపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ జెడి శీలం , ఎఐసిసి సభ్యులు జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ జె లక్ష్మీ నరసింహ యాదవ్ మాజీ ఎమ్మెల్సీ ఏఐసిసి సభ్యులు ఎం సుధాకర్ బాబు మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు కార్పొరేటర్ అభ్యర్థులకు బీఫారాలు అందజేశారు. ఆదివారం సాయంత్రం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష అధ్యక్షతన జరిగిన సమావేశంలో జెడి శీలం మాట్లాడుతూ కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థులు ఎవరైనా ఐకమత్యంగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పాలన రావాలంటే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. అనంతరం లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత ప్రతి కార్యకర్త మీద ఉందని తప్పక అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఓబిసి సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాశ్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రదీప్ రాయల్, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాద్రి బాషా ఐఎన్టియుసి రాష్ట్ర సెక్రెటరీ ఎం సుంకన్న, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ నవీద్, ఈ లాజరస్, షేక్ మాలిక్, శివానంద్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.




# ఆళ్లగడ్డ మున్సిపాలిటిలో జనసేన 12 వార్డు లకు పోటీ



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 18, నంది పత్రిక** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి జనసేన పార్టీ 12 వార్డు లకు పోటీ చేస్తుందని జనసేన పార్టీ సమన్వయ కర్త ఇరిగెల రాంపుల్లారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఆదేశాల మేరకు పట్టణంలోని 12 వార్డులకు నామినేషన్ దాఖలు చేసినట్లు ఆళ్ళగడ్డ మున్సిపల్ ఎలక్షన్లలో జనసేన పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులకు అండగా వుంది వారి గెలుపుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ మైలేరి సురేఖ, మైలేరి మల్లయ్య, మాబు హుస్సేన్, ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి,ఇరిగెల విశ్వనాథ రెడ్డి, జున్ను ప్రసాద్ రెడ్డి పెసరాయి చాంద్ బాషా, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జనరల్ అబ్జర్వర్ ఎం.వరప్రసాద్.



**తిరుపతి బ్యూరో చీఫ్ అక్టోబర్ 18 నంది పత్రిక** తిరుపతి నగరపాలక సంస్థ ఎన్నికల నామినేషన్ల స్వీకరణలో భాగంగా 3వ రోజు నామినేషన్ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్ ఎం.వరప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాట్లను, నామినేషన్ దాఖలు ప్రక్రియను, భద్రతా ఏర్పాట్లను, అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రాలకు సంబంధించి కమిషనర్ ఎం.జయకృష్ణ వివరించారు.

**అబ్జర్వర్ తనిఖీ చేసిన కేంద్రాలు:**

1. న్యూ మారుతి నగర్ - 22వ వార్డు నామినేషన్ కేంద్రం
2. కెనడి నగర్ - 12వ వార్డు నామినేషన్ కేంద్రం
3. రైల్వే కాలనీ - 35వ వార్డు నామినేషన్ కేంద్రం
4. స్పోర్ట్స్ కాంప్లెక్స్ - 10వ వార్డు నామినేషన్ కేంద్రం
5. జీవకోన, సత్యనారాయణపురం - 49, 50 వ వార్డుల నామినేషన్ కేంద్రాలు
6. తిరుమల రెడ్డి నగర్ - 1వ వార్డు నామినేషన్ కేంద్రం
7. నగరపాలక సంస్థ మేయర్ నామినేషన్ కేంద్రం

ఈ తనిఖీల్లో ఆయన వెంట అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, లైజనింగ్ ఆఫీసర్ రాజు, తదితరులు ఉన్నారు.



## జడ్పీటిసి ఎంపీటీసీ సర్పంచ్ స్థానాలలో జెండా ఎగరేద్దాం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**కర్నూలు సిటీ నంది పత్రిక** రాబోయే జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలలో జెండా ఎగరవేద్దామని టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి నాయకులకు కార్యకర్తలకు నిర్దేశం చేశారు. ఆదివారం కల్లూరు అర్బన్ మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కల్లూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులతో క్లస్టర్ యూనిట్, బూత్ ఇంచార్జీ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ లు, ఎంపీటీసీ, జడ్పీటిసి స్థానాలను కైవసం చేసుకోవాలని సూచించారు టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త చురుకుగా పాల్గొన్నాలన్నారు కార్యక్రమంలో యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి ఏపీ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, ఉలిందకొండ పర్ల సొసైటీ చైర్మన్లుఇ వి రమణ, కే శేఖర్, నాయకులు మాదేష్ అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కౌంటింగ్ హాళ్లను పరిశీలించిన కమిషనర్ ఎం. జయకృష్ణ.



**తిరుపతి బ్యూరో చీఫ్ అక్టోబర్ 18 నంది పత్రిక** ఈ నెల 30వ తేదీన జరగనున్న తిరుపతి నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఎస్.వి. ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లను నగరపాలక కమిషనర్ జయకృష్ణ ఆదివారం అధికారులతో కలిసి పరిశీలించారు. 30వ తేదీన జరగనున్న కౌంటింగ్ కు సంబంధించి కళాశాలలో ఓట్ల లెక్కింపు కోసం గుర్తించిన గదులను, కౌంటింగ్ సామాగ్రిని, ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి వార్డుకు కేటాయించిన టేబుల్స్, వార్డు నెంబర్, పీఎస్ నెంబర్ లతో నేలపై వేసిన మార్కింగ్ లు, భద్రత కోసం ఏర్పాటు చేసిన ఇనుప బారికేడ్లు, ఫెన్సింగ్ లను పరిశీలించారు. కౌంటింగ్ రోజున ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, సర్వేయర్ గురువారెడ్డి, డీఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 17వ వార్డు జనసేన అభ్యర్థిగా మైఖేల్ నామినేషన్



**డోన్ నంది పత్రిక, అక్టోబర్ 18:** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ చివరి రోజున 17వ వార్డు జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మైఖేల్ ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలోని చిగురుమానిపేట 17వ వార్డు నుంచి జనసేన పార్టీ తరపున పోటీ చేసేందుకు ఆయన డోన్ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మైఖేల్‌కు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మద్దతుగా నిలిచారు. నామినేషన్ కార్యక్రమంలో జనసేన పార్టీ డోన్ నియోజకవర్గ సమన్వయకర్త ఆలా మోహన్ రెడ్డి పాల్గొని మైఖేల్‌కు మద్దతు తెలిపారు. పార్టీ శ్రేణులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. మున్సిపల్ ఎన్నికల్లో 17వ వార్డు నుంచి జనసేన అభ్యర్థిగా మైఖేల్ బరిలో నిలవడంతో స్థానికంగా ఎన్నికల సందడి నెలకొంది. వార్డు అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

## తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో మూడవ రోజు మేయర్ స్థానానికి 24, కార్పొరేటర్ స్థానానికి 177 నామినేషన్లు దాఖలు



**తిరుపతి బ్యూరో చీఫ్ అక్టోబర్ 18 నంది పత్రిక** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో మూడవ రోజు ఆదివారం నామినేషన్ల ప్రక్రియ సజావుగా కొనసాగిందని కమీషనర్ ఎం.జయకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో మూడవ రోజు మేయర్ స్థానానికి 24, కార్పొరేటర్ స్థానానికి 177 మొత్తం 201 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

**నామినేషన్ల వివరాలు:** మేయర్ స్థానానికి 24 నామినేషన్లు దాఖలు కాగా అందులో తెలుగుదేశం - 5, వై సి పి - 2, సి.పి.ఎం, - 2 సి.పి.ఐ - 1 కాంగ్రెస్ - 1

ఆమ్ ఆద్మీ పార్టీ - 1 బి.సి.వై.పి. - 2. బి.ఎస్.పి.- 2 ఇండిపెండెంట్లు - 8, మంది నామినేషన్లు దాఖలు అయ్యాయని తెలిపారు. అదే విధంగా తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్లకు సంబంధించి కార్పొరేటర్ స్థానాలకు 177 మంది నామినేషన్ లు దాఖలు చేయడం జరిగిందని తెలిపారు.

ఇందులో తెలుగుదేశం - 76 వై ఎస్ ఆర్ సి పి - 8 జనసేన - 45 బి.జె.పి. - 7

సి.పి.ఎం. - 2 సి. పి. ఐ. - 2 ఇండిపెండెంట్స్ - 36 ఇతరులు - 1

మొత్తం 177 నామినేషన్లు అందాయన్నారు.

# మహిషాసురమర్ధిని గా దర్శనమిచ్చిన శ్రీకాళికా మాత



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 18, నంది పత్రిక** ఆళ్లగడ్డ విశ్వరూప పారిశ్రామిక నగర్ లో వెలసిన శ్రీశ్రీశ్రీ కాళికామాత దేవస్థానము నందు అమ్మవారు మహిషాసురమర్ధిని అలంకారంలో కొలువు తీరారు. అర్చకులు చంద్రశేఖర్ ఆచార్యులు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి దుర్గాదేవిగా అలంకరించారు. ఉబయదారులు పూజలు నిర్వహించారు. రాత్రి విశ్వరూపనగర్ లోని కమ్మరి విజయ్ కుమార్ ఆచార్యులు ఇంటిదగ్గర నుండి మహిషాన్ని(దున్నపోతు బొమ్మ)ను తప్పెట్లు, మంగళవాయిద్యాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు తో దేవస్థానము వద్దకు తీసుకు వచ్చి రాత్రి 12 గంటలకు మహిషాసుర వధ నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు యద్దనపూడి శ్రీనివాసాచార్యులు, ఉపాధ్యక్షులు ముత్తలూరు సురేష్ ఆచార్యులు కమిటీ సభ్యులు, మహిళా కమిటీ, యువజన కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ పట్టణం లో మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 18, నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆదివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు గుండా రవికుమార్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున సభ్యులు, యువత, ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవిశెట్టి హరీష్ బాబు మాట్లాడుతూ రక్తదానం వలన ఆపదలో ఉన్న ఒక ప్రాణాన్ని కాపాడవచ్చున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయుటకు ముందుకు రావాలని ఆయన తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గుండా రవికుమార్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణధానంతో సమానం కాబట్టి యువత రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురంలో వైభవంగా దుర్గాష్టమి వేడుకలు




**మహానంది అక్టోబర్ 18 (నంది పత్రిక):-** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో శ్రీ అంకాల పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం దుర్గాష్టమి పురస్కరించుకొని అర్చకులు రామ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా అభిషే కార్చనలు, చండీ హోమాలు, చండీ పారాయణం, హారతి పూజలు , కుంకుమార్చన, పల్లకి సేవ, మహా మంగళహారతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఎర్రగుంట్ల బాలయ్య దంపతులు, మరియు వారి కుటుంబ సభ్యులు పూజా దాతలుగా వ్యవహరించారు.

# 17వ వార్డుకు నామినేషన్ వేసిన సిపిఐ అభ్యర్థి సంద్యాపోగు గిడ్డమ్మ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** 17 వార్డు సిపిఐ పార్టీ అభ్యర్థిగా సంధ్యపోగు గిడ్డమ్మ ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నిరంతరం ప్రజల్లో ప్రజల సమస్యల కోసం పనిచేసే 17 వార్డు కార్పొరేటర్ అభ్యర్థి సంధ్యపోగు గిడ్డమ్మ సిపిఐ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యుల మధ్యలో భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప మాట్లాడుతూ గతంలో కార్పొరేటర్ గా ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన గిడ్డమ్మ కాలనీల సమస్యల గురించి నిత్యం పోరాడుతూ వస్తూ ఉండే అభ్యర్థి కావడం మీరందరూ ఆమెకు ఓటు వేసి గెలిపించుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపించుకునే విధంగా ముందుకెళ్లాలని కోరారు కాలనీలలో తాగునీటి సమస్యలు, మురికి కాల్వ సమస్యలు విద్యుత్ దీపాల సమస్యలు ఇంటి స్థలము,ఇలా ఎన్నో సమస్యలతో సతమవుతున్న వార్డ్ ఏదైనా ఉంది అంటే అది 17 వార్డు మాత్రమే అవన్నీ కార్యక్రమాలు జరగాలంటే సిపిఐ బలపరిచిన అభ్యర్థి సంధ్య పోగు గిడ్డమ్మకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప,నగర కార్యవర్గ సభ్యులు బిసన్న, మద్దిలేటి, శివ, సిపిఐ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #2-189, journalist colony, lakshmi narasimha swamy temple back side, Pulivendula Town, Y.S.R Kadapa District, Andhra Pradesh -PinCode:-516390, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:-APTEL/26/A6827 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# శ్రీశైలం దేవస్థానంలో అంగరంగ వైభవంగా దసరా మహోత్సవాలు





**శ్రీశైలం అక్టోబరు18(నంది పత్రిక)** దసరా మహోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజైన (18.10.2026) ఉదయం అమ్మవారికి ప్రాత:కాల పూజలు, విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు, జపానుష్ఠానాలు, పారాయణలు, సూర్య నమస్కారములు, చండీహోమం, పంచాక్షరి, భ్రామరి, బాలా జపానుష్ఠానములు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారీపూజలు జరిపించబడ్డాయి. అదేవిధంగా రుద్రహోమం, రుద్రయాగాంగ జపములు, రుద్ర పారాయణలు జరిపించబడ్డాయి. అదేవిధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీ హోమం జరిపించబడుతాయి.రాత్రి 9.00గంటల నుండి అమ్మవారి ఆస్థానసేవ, సువాసినీపూజలు, రాత్రి గం. 10.00లకు కాళరాత్రిపూజలు జరుగనున్నాయి.

కుమారీ పూజ దసరామహోత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారీ పూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కుమారిపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది. కుమారిపూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం

**మహాగౌరి అలంకారం** ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారాలలో భాగంగా ఈ రోజు శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని మహాగౌరి స్వరూపంలో అలంకరింపజేయడం జరుగుతుంది. నవదుర్గ స్వరూపాలలో ఎనిమిదవ రూపం ఈ మహాగౌరి. దసరా మహోత్సవాలలో ఎనిమిదవ రోజున ఈ స్వరూపాన్ని పూజిస్తారు. నవదుర్గలలో మహాగౌరి రూపం అత్యంత శాంతమూర్తిగా చెప్పబడుతోంది. ఈ దేవి తెల్లని వస్త్రాలను ధరించి, చతుర్భుజాలను కలిగి ఉంటుంది. కుడివైపు పైభుజంలో త్రిశూలాన్ని, క్రింది భుజంలో అభయ హస్తాన్ని, ఎడమవైపు పై భుజంలో వరముద్రను, క్రింది భుజంలో డమరుకాన్ని కలిగి ఉంటుంది. మహాగౌరి తన పార్వతిరూపంలో పరమశివుని భర్తగా పొందేందుకు కఠోర తపస్సు చేయసాగింది. ఈ తపస్సు కారణంగా ఈమె శరీరమంతా నల్లబడింది. ఆ తపస్సుకు ప్రసన్నుడైన పరమశివుడు ఈమె శరీరంపై గంగాజలాన్ని చిలకరించాడు. అప్పుడు ఆ దేవి తేజోవంతమైన గౌరవర్ణంతో అలరారింది. అందుకే ఈ దేవి మహాగౌరిగా పిలువబడింది. దసరా మహోత్సవాల ఎనిమిదవ రోజున ఈ దేవిని పూజిస్తారు. ఈ దేవిని పూజించడం వలన సకల పాపాలు నశిస్తాయని, కష్టాలు తొలగిపోతాయని చెప్పబడుతోంది.

**నంది వాహనసేవ** ఈ ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా (18.10.2026) నందివాహనసేవ జరిపించబడుతుంది. ఈ వాహనసేవలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి, నందివాహనంపై వేంచేపు చేయించి పూజాదికాలు చేయబడుతాయి.





## ఆళ్లగడ్డలో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు..

### మహిసుసుర మర్ధిని గా అమ్మవారి దర్శనం..



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 18 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో ఆదివారం దుర్గాష్టమి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవి శెట్టి హరీష్ బాబు ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూల విరాట్ కు అభిషేకం, స్వర్ణ దివ్య ఆభరణాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. పండుగ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల కటౌట్లు విద్యుత్ దీపాలతో అలంకరించారు. దుర్గాష్టమి సందర్భంగా మహిషశుర మర్దిని అలంకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## 6వ వార్డు టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఇప్పర్ల నాగేంద్ర కుమార్



**కడప అక్టోబర్ 18 (నంది పత్రిక రిపోర్టర్)** కడప నగరపాలక సంస్థ 6వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా ఇప్పర్ల నాగేంద్ర కుమార్ తన నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు దేశం పార్టీ తనపై నమ్మకంతో అవకాశం కల్పించిందని, 6వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చి, వార్డులోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.

## ఆళ్లగడ్డలో భారీ కొండ చిలువ స్వాధీనం...



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 18 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని పుల్లారెడ్డి వీధిలో ఆదివారం రాత్రి భారీ కొండచిలువ కనిపించడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. రాత్రి వేళల్లో ఇక్కడ సరిగ్గా వీధి లైట్లు లేక పోవడంతో పాముల సంచారం అధికంగా ఉందని వీధి ప్రజలు అంటున్నారు. కాలనీకి చెందిన న్యాయవాది బాలస్వామి వెంటనే స్నేక్ క్యాచర్ సుబ్బరాయుడు కు సమాచారం అందించడంతో కొండచిలువను చాకచక్యంగా పట్టుకొని సమీప అడవిలో వదిలిపెట్టారు. దీనితో కాలనీవాసులు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకున్నారు.

# మహానందిలో వైభవంగా దుర్గాష్టమి వేడుకలు..





### మహిషాసుర మర్దినిగా అమ్మవారి దర్శనం..

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**మహానంది అక్టోబర్ 18 (నంది పత్రిక):–** ప్రసిద్ధ శైవక్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుఎతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎంతో విశిష్టమైన 8వ రోజు దుర్గాష్టమి వేడుకలను ఆలయ అధికారులు, అర్చకులు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దుర్గాష్టమిని పురస్కరించుకొని తెల్లవారుజామునే శ్రీ కామేశ్వరి అమ్మవారికి అర్చకులు ప్రత్యేక అభిషేకార్చనలు జరిపారు.అనంతరం అమ్మవారి మూలమూర్తిని " మహిషాసుర మర్దిని "గా అలంకరించారు.సింహవాహనంపై ఒక చేత త్రిశూలం ధరించి మహిషాసురుడిని సంహరిస్తున్న రౌద్ర రూపంలో అమ్మవారు భక్తులకు కనువిందు చేశారు.తలచినంతనే సమస్త భయాలను పోగొట్టి ధైర్యాన్ని, స్థైర్యాన్ని ప్రసాదించే మహిషాసుర మర్దినీ దేవిని దర్శించుకుంటే సకల భయాలు తొలగిపోతాయని ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు.ముందుగా ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో యాగశాలలో వేదపండితుల బృందం, రుత్వికులు నవదుర్గ కలశ అర్చనలు, శతచండీయాగము, శ్రీచక్ర నవావరణార్చనలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం వేళ అలంకార మండపంలో అమ్మవారికి కనుల పండుగగా సహస్ర దీపాలంకరణ సేవ, అష్టవిధ మహా మంగళహారతులు, సామూహిక కుంకుమార్చనలు వైభవంగా నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.రాత్రి వేళ అమ్మవారు అశ్వ వాహనంపై "శ్రీ మహా గౌరీ దుర్గ" రూపంలో కొలువుదీరారు.అమ్మవారికి వేదపండితులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మంగళ వాయిద్యాలు, మేళతాళాలు,అశేష జనవాహిని నడుమ గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, ఏఈఓ మధు, ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, నీలకంఠేశ్వర రాజు, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్యలతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.







## టీడీపీ మేయర్ అభ్యర్థి సువర్ణ విజయం తథ్యం

### ఆఫ్కాఫ్ ఛైర్మెన్ యాటగిరి



**కడప అక్టోబర్ 18 (నంది పత్రిక రిపోర్టర్)**టీడీపీ కోఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, కడప, కమలాపురం శాసనస భ్యులు రెడ్డప్పగారి మాధవి, పుత్తా కృష్ణ చైతన్యరెడ్డిల సహకారం కడప నగర ప్రజల ఆశీస్సులతో కడప మేయర్ గా మల్లి సువర్ణ భారీ మెజారిటీతో విజయం సాధించడం తధ్యమనిఫిషర్మెన్ కో–ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ ఛైర్మెన్ యాటగిరి రాంప్రసాద్ ధీమా వ్యక్తం చేసారు.ఆయన ఆదివారం మేయర్ అభ్యర్థి సువర్ణ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కూటమి సర్కార్ పట్ల ప్రజలు వంద శాతం సంతృప్తితో వున్నారన్నారు.కడప ఎమ్మెల్యే మాధవి, కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి చొరవతో నగరంలో అభివృద్ధి పరుగులు తీస్తున్నదని పేర్కొన్నారు. మేయర్ గా సువర్ణ గెలుపుతో శరవేగంగా అభివృద్ధి పనులు ముందుకు వెళతా యన్నారు.విద్యాధికురాలు అయిన సువర్ణ గెలుపు ఎంతో అవసరమని ప్రజలు ఏకపక్షంగా ఆమెకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు.



## ఏలూరు జిల్లా మహిళ ముంతాజ్ స్ఫూర్తి గాథ.. ఆమె సేమియాలు దుబాయ్, అమెరికాకు!

రెండేళ్ల క్రితం విజయవాడలో కొన్న ఒక సేమియా ప్యాకెట్.. ఓ సాధారణ గృహిణి జీవితాన్నే మార్చేసింది. చిన్న ఆలోచనతో మొదలైన ఆమె ప్రస్థానం, ఇప్పుడు దేశ సరిహద్దులు దాటి అంతర్జాతీయ స్థాయికి చేరింది. ఏలూరు జిల్లా పెదపాడు మండలం తాళ్లమూడి గ్రామానికి చెందిన మహమ్మద్ ముంతాజ్ బేగం, సేమియా తయారీ వ్యాపారంలో విజయవంతమై ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.

వివరాల్లోకి వెళితే, రెండేళ్ల క్రితం విజయవాడలో సేమియా కొనుగోలు చేసినప్పుడు, వాటిని స్థానికంగా ఎందుకు తయారు చేయకూడదనే ఆలోచన ముంతాజ్‌కు వచ్చింది. వెంటనే ఆ దిశగా అడుగులు వేశారు. ఏలూరులోని చైతన్య గోదావరి బ్యాంకు మేనేజర్ మార్గదర్శకత్వంతో రూ.2 లక్షల బ్యాంకు రుణం తీసుకుని, సేమియా తయారీ యంత్రాన్ని కొనుగోలు చేశారు. గోధుమ పిండి, శుద్ధి చేసిన నీటిని ఉపయోగించి తన ఇంట్లోనే ఉత్పత్తి ప్రారంభించారు. ఈ యంత్రం ఒకేసారి 15 కిలోల సేమియాను ఉత్పత్తి చేస్తుంది. వాటిని ఎండబెట్టి, ఆకర్షణీయంగా ప్యాక్ చేసి విక్రయిస్తున్నారు.

ముఖ్యంగా రంజాన్ పండుగ సమయంలో వీరి సేమియాలకు డిమాండ్ విపరీతంగా ఉంటుంది. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పండుగ సందర్భంగా పంపిణీ చేసేందుకు ఏకంగా రూ.1 లక్ష విలువైన 1,500 ప్యాకెట్లను ఆర్డర్ చేయడం ఆమె వ్యాపారానికి మరింత ఊపునిచ్చింది. ప్రస్తుతం హైదరాబాద్‌తో పాటు దుబాయ్, అమెరికా, మలేషియా వంటి దేశాల్లోని వారికి కూడా సేమియాలను పంపిస్తున్నారు.



## మున్సిపల్ ఎన్నికలు: వైసీపీ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియపై నెలకొన్న రాజకీయ వేడి నేపథ్యంలో, వైసీపీకి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. నామినేషన్ల దాఖలుకు గడువును పొడిగించాలని కోరుతూ వైసీపీ దాఖలు చేసిన హౌస్ మోషన్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. వివరాల్లోకి వెళితే, నామినేషన్ల స్వీకరణకు నిర్దేశించిన గడువు ఇప్పటికే ముగిసిపోయిందని, అందువల్ల ఈ పిటిషన్ విచారణకు అర్హత కోల్పోయిందని (నిరర్థకం) హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత తాము సాధారణంగా జోక్యం చేసుకోబోమని ఈ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. దీంతో నామినేషన్ల గడువు పొడిగింపు కోసం వైసీపీ చేసిన ప్రయత్నం విఫలమైంది. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తొలి రోజైన శుక్రవారం పుంగనూరులో టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణలు జరిగాయి. ఈ ఘటనలకు సంబంధించి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో పాటు సుమారు 70 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

# మహానందిలో వైభవంగా దుర్గాష్టమి వేడుకలు..





## మహిషాసుర మర్దినిగా అమ్మవారి దర్శనం..

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**మహానంది అక్టోబర్ 18 (నంది పత్రిక):-** ప్రసిద్ధ శైవక్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుఏతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎంతో విశిష్టమైన 8వ రోజు దుర్గాష్టమి వేడుకలను ఆలయ అధికారులు, అర్చకులు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దుర్గాష్టమిని పురస్కరించుకొని తెల్లవారుజామునే శ్రీ కామేశ్వరి అమ్మవారికి అర్చకులు ప్రత్యేక అభిషేకార్చనలు జరిపారు.అనంతరం అమ్మవారి మూలమూర్తిని " మహిషాసుర మర్దిని "గా అలంకరించారు.సింహవాహనంపై ఒక చేత త్రిశూలం ధరించి మహిషాసురుడిని సంహరిస్తున్న రౌద్ర రూపంలో అమ్మవారు భక్తులకు కనువిందు చేశారు.తలచినంతనే సమస్త భయాలను పోగొట్టి ధైర్యాన్ని, స్థైర్యాన్ని ప్రసాదించే మహిషాసుర మర్ధినీ దేవిని దర్శించుకుంటే సకల భయాలు తొలగిపోతాయని ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు.ముందుగా ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో యాగశాలలో వేదపండితుల బృందం, రుత్వికులు నవదుర్గ కలశ అర్చనలు, శతచండీయాగము, శ్రీచక్ర నవావరణార్చనలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం వేళ అలంకార మండపంలో అమ్మవారికి కనుల పండుగగా సహస్ర దీపాలంకరణ సేవ, అష్టవిధ మహా మంగళహారతులు, సామూహిక కుంకుమార్చనలు వైభవంగా నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.రాత్రి వేళ అమ్మవారు అశ్వ వాహనంపై "శ్రీ మహా గౌరీ దుర్గ" రూపంలో కొలువుదీరారు.అమ్మవారికి వేదపండితులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మంగళ వాయిద్యాలు, మేళతాళాలు,అశేష జనవాహిని నడుమ గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, ఏఈఓ మధు, ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, నీలకంఠేశ్వర రాజు, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్యలతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.







## గాంధీనగర్ ఘటన వదంతులు నమ్మవద్దు

### కడప డి.ఎస్ .పి టి. భావన



**కడప అక్టోబర్ 18 (నంది పత్రిక రిపోర్టర్)** కడప నగరంలోని గాంధీనగర్ స్కూల్ సమీపంలో 17.10.2026వ తేదీ మధ్యాహ్నం 12.15 గంటలకు జరిగిన దాడి ఘటనకు సంబంధించి కోన రమేష్ రెడ్డి ఇచ్చిన ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.అయితే, ఈ ఘటనకు సంబంధించి సుమారు 80 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సోషల్ మీడియా, టీవీ ఛానళ్లు మరియు ఇతర మీడియా వేదికల్లో ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం ఈ కేసు ప్రాథమిక విచారణ దశలో ఉన్నందున, ఈ నేరంలో ఎంతమంది నిందితులు పాల్గొన్నారు, వారి వ్యక్తిగత పాత్రలు ఏమిటి, దాడిలో వారు ఏ విధంగా పాల్గొన్నా రు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత ఆధారాల ద్వారా నిర్ధారించడం జరుగుతోంది.ఈ కేసులో నిష్పక్షపాతంగా దర్యాప్తు కొనసాగిస్తున్నాము. ఈ ఘటనతో సంబంధం ఉన్నట్లు ఆధారాలతో నిర్ధారణ అయిన వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడును. ప్రజలు నిర్ధారణ కాని సమా చారాన్ని, వదంతులను ప్రచారం చేయకుండా, పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని కోరుతున్నాము.

## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జిల్లావ్యాప్తంగా మూడు రోజుల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని కర్నూలు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి పేర్కొన్నారు

**మూడు రోజులు దాఖలైన మొత్తం నామినేషన్ల వివరాలు:** కర్నూలు జిల్లాలో తేది 16.10.26 నుండి 18.10.26 వరకు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలలో, గూడూరు నగర పంచాయతీలో దాఖలైన నామినేషన్ల వివరాలు కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ లో చైర్మన్ మరియు కౌన్సిలర్ల మొత్తం నామినేషన్లు - 622

కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ లో వార్డులు 68లి

16.10.26 నుండి 18.10.26 వరకు మొత్తం నామినేషన్లు 597లి

మేయర్ అభ్యర్థిత్వానికి దాఖలైన మొత్తం నామినేషన్లు ...25 అందులో...

టీడీపీ - 04,
వైసీపీ - 04,
బీఎస్పీ - 02,
సిపిఎం - 01,
ఐ.ఎన్.సి - 04,
ఇండిపెండెంట్లు - 05,
ఇతరులు - 05

పార్టీల వారీగా కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్లు:-

టీడీపీ - 175,
వైసీపీ - 176,
జనసేన - 24,
బీజేపీ - 23,
బీఎస్పీ - 06,
ఐ.ఎన్.సి - 28,
ఇండిపెండింట్లు - 126
సిపిఐ - 11,
సిపిఎం - 16,
ఇతరులు - 12,
మొత్తం నామినేషన్ల సంఖ్య - 597

ఆదోని మున్సిపాలిటీ చైర్మన్ మరియు కౌన్సిలర్ల మొత్తం నామినేషన్లు. -

**ఆదోని మున్సిపాలిటీలో వార్డులు 52**

16.10.26 నుండి 18.10.26 వరకు మొత్తం నామినేషన్లు 416

పార్టీల వారీగా కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్లు:-

టీడీపీ - 145
వైసిపి - 119
జనసేన -15
బీజేపీ - 56
బి ఎస్పీ - 06
సి పి ఐ - 09
సి పి ఎం - 03
ఐ ఎన్ సి - 13
ఇండిపెండింట్లు - 38
ఇతరులు - 12
మొత్తం నామినేషన్ల సంఖ్య - 416

చైర్మన్ అభ్యర్థిత్వానికి దాఖలైన మొత్తం నామినేషన్లు 14.

టీడీపీ 2
వైసిపి 04
ఐ ఎన్ సి 01
జనసేన 02
ఇండిపెండెంట్ -3
ఇతరులు -02

ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో చైర్మన్ మరియు కౌన్సిలర్ల మొత్తం నామినేషన్లు - 238

ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో వార్డులు 44.

16.10.26 నుండి 18.10.26 వరకు మొత్తం నామినేషన్లు - 234

పార్టీల వారీగా కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్లు:-

టీడీపీ - 75,
వైసిపి - 68,
జనసేన -06,
బీజేపీ - 02,
సిపిఐ -01,
సిపిఎం - 01,
ఐ ఎన్ సి - 02,
అధర్ పార్టీస్ - 03,
ఇండిపెండింట్లు - 64
మొత్తం నామినేషన్ల సంఖ్య - 222

చైర్మన్ అభ్యర్థిత్వానికి దాఖలైన మొత్తం నామినేషన్లు 12 .

టీడీపీ 03
వైసీపీ 01
ఐఎన్సి 02
స్వతంత్ర అభ్యర్థులు 05
ఇతరులు 01

గూడూరు నగర పంచాయతీలో చైర్మన్ మరియు కౌన్సిలర్ల మొత్తం నామినేషన్లు - 127

గూడూరు నగర పంచాయతీలో వార్డులు 23.

16.10.26 నుండి 18.10.26 వరకు మొత్తం నామినేషన్లు - 119

పార్టీల వారీగా కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్లు:-

టీడీపీ - 33,
వైసిపి - 33,
జనసేన -05,
బీజేపీ - 12,
ఐ ఎన్ సి - 03,
ఇండిపెండింట్లు - 33
మొత్తం నామినేషన్ల సంఖ్య - 119

చైర్మన్ అభ్యర్థిత్వానికి దాఖలైన మొత్తం నామినేషన్లు 08 .

టీడీపీ 01
వైసీపీ 02
బిజెపి 02

స్వతంత్ర అభ్యర్థులు 03 నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని తెలిపారు.



## తనను గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి కృషి 48వ డివిజన్ అభ్యర్థి రాఘవేంద్ర ఆచారి



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూల్ కార్పొరేషన్ 48వ డివిజన్ కు టిడిపి అభ్యర్థిగా కార్పొరేటర్ గా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని రాఘవేంద్ర ఆచారి అన్నారు. ఆదివారం టిడిపి అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం రాఘవేంద్ర ఆచారి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో వైసిపి నాయకులు ఐదేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని తెలిపారు వైసిపి నాయకుల ఆరాచకాలపై పార్టీ అధిష్టానం దృష్టి పెట్టిందని గా వారి ఆటలు సాగవు అన్నారు కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## 40 వ డివిజన్ నందు ప్రచారంలో ముందున్న పేరపోగు చిన్న మారెన్న



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూల్ కార్పొరేషన్ కల్లూరు అర్బన్ 40వ డివిజన్లో కార్పొరేటర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన టిడిపి అభ్యర్థి పేర పోగు చిన్న మారెన్న ప్రచారంలో దూసుకుపోతున్నారు డివిజన్ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుసుకుంటున్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాడు ప్రచారంలో ఆయన వెంట గ్రామ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సీఎం రేవంత్‌కు బండ్ల గణేశ్ విజ్ఞప్తి

పౌల్ట్రీ పరిశ్రమ ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై తక్షణమే స్పందించి, రైతులను ఆదుకోవాలని ప్రముఖ సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఈరోజు ఆయన ముఖ్యమంత్రిని ఉద్దేశించి ఒక ప్రకటన చేశారు.

పౌల్ట్రీ పరిశ్రమకు కీలకమైన మొక్కజొన్న, సోయాబీన్, డీఓసీ వంటి ముడిసరుకులను కొందరు స్టాకిస్టులు అక్రమంగా గోదాముల్లో నిల్వ చేస్తున్నారని బండ్ల గణేశ్ ఆరోపించారు. దీనివల్ల మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టించి, ధరలను అమాంతం పెంచుతున్నారని ఆయన పేర్కొన్నారు. "ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ అక్రమ నిల్వలపై చర్యలు తీసుకోవాలి. పౌల్ట్రీ రంగానికి, రైతులకు న్యాయం జరిగేలా చూడాలి" అని ఆయన కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు

### ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికలు నామినేషన్ల వివరాలు వెల్లడించిన ఆత్మకూరు మునిసిపల్ కమిషనర్..

**నంది పత్రిక ఆత్మకూరు..** ఆత్మకూరు మున్సిపాలిటీలో మూడు రోజులుగా ప్రశాంతంగా కొనసాగిన నామినేషన్ల ప్రక్రియ

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నామినేషన్ల స్వీకరణఇప్పటివరకు వార్డు సభ్యులుగా 202 మంది, చైర్‌పర్సన్ అభ్యర్థులుగా 10 మంది నామినేషన్లు

నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 21న అవకాశం
ఉపసంహరణ అనంతరం తుది అభ్యర్థుల జాబితా ప్రకటన
తుది అభ్యర్థుల జాబితా ఆధారంగా బ్యాలెట్ పేపర్ల రూపకల్పన
అనంతరం ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు
చైర్‌పర్సన్ అభ్యర్థుల పార్టీ వారీ వివరాలు

టీడీపీ తరఫున 5 వైఎస్సార్‌సీపీ తరఫున 5
మొత్తం చైర్‌పర్సన్ అభ్యర్థులు 10 మంది
వార్డు సభ్యుల నామినేషన్ల వివరాలు
బీజేపీ 03 సీపీఐ 01 సీపీఎం 03
తెలుగుదేశం పార్టీ 56 వైఎస్సార్‌సీపీ 105 జనసేన 05 స్వతంత్ర అభ్యర్థులు 27
మొత్తం వార్డు సభ్యుల నామినేషన్లు 202

## రాయచోటికి పంజాబ్, పుంగనూరుకు బెంగళూరు గ్యాంగులను తెచ్చారు: ధూళిపాళ్ల నరేంద్ర

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో వైసీపీ ఉద్దేశపూర్వకంగానే అలజడులు సృష్టిస్తోందని టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు. ఈరోజు ఆయన మాట్లాడుతూ, వైసీపీ అధినేత జగన్ ని లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ పాలనలో అరాచకాలు పెరిగిపోవడం వల్లే 2024 ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని అన్నారు. రాయచోటికి పంజాబ్ గ్యాంగ్‌ను, పుంగనూరుకు బెంగళూరు గ్యాంగ్‌ను వైసీపీనే తీసుకొచ్చిందని నరేంద్ర ఆరోపించారు. పులివెందులలో ఎంపీ అవినాశ్ రెడ్డి 200 మందితో పోలింగ్ కేంద్రానికి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. కేవలం ఐదు చోట్ల జరిగిన ఘటనలను రాష్ట్రవ్యాప్త అల్లర్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ తలుచుకుంటే వైసీపీ నామినేషన్లు కూడా వేయలేని పరిస్థితి ఉండేదని అన్నారు.పుంగనూరు, పులివెందుల, రాయచోటిలో దశాబ్దాలుగా సాగిన అణచివేత కారణంగానే ఇప్పుడు ప్రజలు వైసీపీకి వ్యతిరేకంగా తిరగబడుతున్నారని ఆయన పేర్కొన్నారు. తాడేపల్లిలో ప్రెస్ మీట్ పెట్టి రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను దూషించిన జగన్, ఇప్పుడు మళ్లీ ఆయన దగ్గరకే వెళ్లారని ఎద్దేవా చేశారు. "వెయ్యి గొడ్డులు తిని నేను శాఖాహారిని అని చెప్పుకునే వ్యక్తిలా జగన్ తీరు ఉంది. తన హయాంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలపై నీతులు చెబుతున్నారు" అని ధూళిపాళ్ల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత పారదర్శకంగా జరిగాయని జగన్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆదివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.అధికారంలో ఉన్నప్పుడు జగన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం ఫలితాలు రాకపోతే మంత్రి పదవులు, టికెట్లు ఉండవని సొంత పార్టీ ఎమ్మెల్యేలను, మంత్రులను బహిరంగంగానే బెదిరించారని నరేంద్రకుమార్ ఆరోపించారు. ఆ బెదిరింపుల ఫలితంగానే రాష్ట్రంలో అపూర్వమైన రీతిలో ఏకగ్రీవాలు జరిగాయని అన్నారు. "2021 ఎన్నికల్లో ఎంపీటీసీల్లో 25 శాతానికి పైగా, జెడ్పీటీసీల్లోనూ అదే స్థాయిలో ఏకగ్రీవాలు అయ్యాయి. ఒక్క కడప జిల్లాలోనే 553 ఎంపీటీసీలకు 439 (దాదాపు 80%), 50 జెడ్పీటీసీలకు 38 (78%) ఏకగ్రీవం కావడం భారతదేశ చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయం. ఇవన్నీ బెదిరింపులు, దౌర్జన్యాలు, కిడ్నాప్‌లతో సాధించినవే," అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. పులివెందుల, పుంగనూరు, ధర్మవరం, ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో నామినేషన్లు వేసేందుకు వెళ్లిన టీడీపీ అభ్యర్థులపై వైసీపీ గూండాలు దాడులు చేశారని ధూళిపాళ్ల గుర్తుచేశారు. మాచర్లలో టీడీపీ నేతలు బోండా ఉమ, న్యాయవాది కిశోర్‌ల కారుపై జరిగిన దాడిని ప్రస్తావించారు. "అభ్యర్థులను పోలీస్ స్టేషన్లకు పిలిపించి, గన్ పెట్టి బెదిరించి నామినేషన్లు విత్‌డ్రా చేయించిన ఘటనలు అనేకం ఉన్నాయి. చిత్తూరు, గుంటూరు జిల్లాల్లో ఎస్పీలను బదిలీ చేయాలని, పలమనేరు, శ్రీకాళహస్తి, పులివెందులలో డీఎస్పీలపై చర్యలు తీసుకోవాలని అప్పటి రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) సిఫార్సు చేసినా జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు" అని విమర్శించారు.

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన సాధారణ పరిశీలకులు బి. నవ్య (ఐఏఎస్)





**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 18 నంది పత్రిక**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను సాధారణ ఎన్నికల పరిశీలకులు బి. నవ్య (ఐఏఎస్), వ్యయ పరిశీలకులు అహ్మద్ అబ్దుల్ రావుఫ్ షేక్ (ఐఎఫ్ఎస్), జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ ఆదివారం, ఆకివీడు నగర పంచాయతీ పరిధిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆకివీడు నగర పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి నామినేషన్ల దాఖలు ప్రక్రియను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా సాగుతోందని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, శ్రీమతి సరోజినీ నాయుడు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్, కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సాధారణ ఎన్నికల పరిశీలకులు బి. నవ్య ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా కొనసాగుతోందని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల స్వీకరణ గడువు ముగుస్తుందని పేర్కొన్నారు.

అక్టోబరు 19వ తేదీ సోమవారం నామినేషన్ల పరిశీలన, 21వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అక్టోబరు 28వ తేదీన పోలింగ్, 30వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని ఆమె కోరారు. వ్యయ పరిశీలకులు అహ్మద్ అబ్దుల్ రావుఫ్ షేక్ మాట్లాడుతూ, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని నిబంధనలకు అనుగుణంగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ, ఆర్డీఓ కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, డీఎస్పీ రఘువీర విష్ణు, మున్సిపల్ కమిషనర్ జి. కృష్ణమోహన్, తహసీల్దార్ దశిక వంశీ తదితరులు పాల్గొన్నారు.





# దాడులు చేసింది... ఫిర్యాదు చేసిందీ వారే...

**జగన్ పై మంత్రి సవిత ఆగ్రహం**

**దెయ్యాల్లా వేదాలు వల్లిస్తున్న గొడ్డలి పార్టీ నాయకుడు**

**నామినేషన్లు ప్రారంభమైన నాటి నుంచి వైసీపీ అరాచకాలు**

**ఎంపీలు అవినాశ్, మిథున్ రెడ్డి నేతృత్వంలో దాడులు**

**ఏమీ ఎరుగనట్లు ఈసీకి జగన్ ఫిర్యాదు**

**పులివెందుల, కడపలో భారీగా నామినేషన్ల దాఖలు**

**గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో దాఖలు కాని నామినేషన్లు**

**గొడ్డలి పార్టీలాగా మేం నామినేషన్లు చింపలేదు...**

**వేయకుండా అడ్డుకోలేదు**

**'స్థానికం'లో కూటమి క్లీన్ స్వీప్ ఖాయం : మంత్రి సవిత ధీమా**



**పెనుకొండ/శ్రీసత్యసాయి :** 'రప్పా...రప్పా నరకడంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది వారే... తమ పార్టీ వారితో నామినేషన్లు వేయనివ్వడం లేదు అంటూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిందీ వారే... దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఆయన వ్యవహరిస్తున్నారు...'అంటూ జగన్ రెడ్డిపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. స్థానిక ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రారంభమైన నాటి నుంచి గొడ్డలి పార్టీ నాయకులు అరాచకాలకు, దాడులకు దిగారన్నారు. ఎన్నికల సంఘం, పోలీసులు తీసుకున్న కట్టుదిట్టమైన చర్యలతో గతంలో ఎన్నడూ లేనివిధంగా పులివెందుల, కడపలో అత్యధిక మంది నామినేషన్లు వేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు స్వీప్ చేయడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత ఆదివారం మాట్లాడారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధికి చేసిందేమీ లేకపోవడంతో, ప్రజలకు ముఖం చూపే ధైర్యం గొడ్డలి పార్టీ నాయకులు చేయలేకపోతున్నారన్నారు. స్థానిక సంస్థల్లో ఘోర ఓటమి ఖాయమని తెలిసి అరాచకాలకు తెరతీశారన్నారు. నామినేషన్ల పర్వం ప్రారంభమైన నాటి నుంచి వైసీపీ ఎంపీలు అవినాశ్ రెడ్డి, మిధున్ రెడ్డి నేతృత్వంలో పుంగనూరు, పులివెందుల, తిరుపతి, రాయచోటి వంటి ప్రాంతాల్లో దౌర్జన్యాలకు పాల్పడ్డారన్నారు. రప్పా...రప్పా...నరకడంటూ ఆ పార్టీ నేతలు తమ క్యాడర్ ను రెచ్చగొట్టి ప్రజలపైకి ఉసుకొల్పారని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు.

**పులివెందులలో నామినేషన్ల వెల్లువ**

గొడ్డలి పార్టీ నాయకుడు జగన్ సొంత నియోజక వర్గమైన పులివెందులలో టీడీపీ సహా పలు పార్టీ నాయకులు భారీగా నామినేషన్లు దాఖలు చేశారని మంత్రి సవిత తెలిపారు. కడపలోనూ ఇదే తరహాలో భారీ ఎత్తున నామినేషన్లు అందజేశారన్నారు. గతంలో ఎన్నడూ పులవెందుల, కడపలో ఇలా భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు చేసిన చరిత్ర లేదన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం, పోలీసులు తీసుకున్న కట్టుదిట్టమైన చర్యలు, ప్రజాస్వామ్యం పరిరక్షణ వల్లే నామినేషన్లు దాఖలయ్యాయన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ ఎన్ని ఆరాచకాలకు పాల్పడిందో ప్రజలందరికీ గుర్తుందన్నారు. వారిలాగా నామినేషన్లు చింపడం, వేయకుండా అడ్డుకోవడం వంటి అరాచకాలకు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్పడలేదని మంత్రి సవిత స్పష్టం చేశారు.

**నరకమన్నది వాళ్లే...ఫిర్యాదు చేసిందీ వాళ్లే...**

దెయ్యాలు వేదాలు వల్లించినట్లు జగన్ వ్యవహరిస్తున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. నామినేషన్ల సందర్భంగా రాష్ట్రంలో భారీ ఎత్తున అల్లర్లు సృష్టించింది గొడ్డలి పార్టీయేనన్నారు. ఈ విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. కాని, జగన్ ఏమీ ఎరుగనట్లు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదంటూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంపై ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. రప్పా...రప్పా...నరకమన్నది వాళ్లేనని, టీడీపీ నాయకులపైనా, ప్రజలపైనా దాడులకు తెలబడింది వారేనని, ఏమీ ఎరుగనట్లు ఫిర్యాదు చేసిందీ గొడ్డలి పార్టీ నాయకుడేనని విమర్శించారు. స్థానిక సంస్థల్లో ఓటమి ఖాయమని తెలిసి, ఎన్నికలు జరగకూడదన్నది జగన్ ఎత్తుగడని మంత్రి సవిత మండిపడ్డారు.

**క్లీన్ స్వీప్ చేస్తున్నాం** జగన్ ను, గొడ్డలి పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని మంత్రి సవిత తెలిపారు. రెండున్నరేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమలను చేపట్టామన్నారు. ప్రజలు సీఎం చంద్రబాబునాయుడు పాలనపై ఎంతో నమ్మకంతో ఉన్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు విజయం సాధించడం ఖాయమని, రాష్ట్రమంతటా క్లీన్ స్వీప్ చేయబోతున్నామని మంత్రి సవిత ధీమా వ్యక్తంచేశారు. జారీచేసిన వారు : రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యుల వారి కార్యాలయం

# విజయోత్సాహంతో కూటమి నామినేషన్లు





**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సారథ్యంలో ర్యాలీ "నందిగామలో రాబోయేది చారిత్రాత్మక బోర్డు" అన్న సౌమ్య**

**"ఈరోజు సమర్పించినవి కేవలం నామినేషన్ పత్రాలు కాదుడ నందిగామ ప్రగతి రథానికి చక్రాలు. ఆ రథాన్ని విజయపథంలో నడిపించబోయే మన కూటమి అభ్యర్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు."**

**తంగిరాల సౌమ్య, ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే**

**నందిగామ, బ్యూరో చీఫ్ అక్టోబర్ 18: నంది పత్రిక**

నందిగామ మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమం ఆదివారం పండుగ వాతావరణంలో జరిగింది. ప్రభుత్వ విప్, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సారథ్యంలో చైర్మన్ అభ్యర్థి శాఖమూరు వంశీధర్ కూటమి కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కాకాని నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ర్యాలీ బయలుదేరింది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జెండాలు, నినాదాలతో గాంధీ సెంటర్ మీదుగా ర్యాలీ ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. ర్యాలీ పాత బస్టాండ్ సెంటర్‌లోని బాబు జగజ్జీవన్ రామ్ భవన్‌కు చేరుకుంది, అక్కడ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. అనంతరం సౌమ్య మీడియాతో మాట్లాడారు. "నందిగామలో రాబోయేది ఒక చారిత్రాత్మక బోర్డు. ఈ రెండేళ్లలో కూటమి ప్రభుత్వం నందిగామ మున్సిపాలిటీకి రూ. 154 కోట్లకు పైగా నిధులు తెచ్చింది. చైర్మన్ వంశీధర్ నాయకత్వంలో ఈ నిధులతో నందిగామ రూపురేఖలు మారబోతున్నాయి" అని ఆమె అన్నారు. రూ. 103 కోట్లతో ఇంటింటికీ కృష్ణా జలాలు అందించే పథకం పనులు సాగుతున్నాయని ఆమె వివరించారు. రూ. 19 కోట్లతో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లన్నీ, నూతన మున్సిపల్ కార్యాలయ భవనం, పార్క్, సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ రాబోతున్నాయని చెప్పారు. రూ. 17 కోట్లతో పట్టణమంతటా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటవుతుందన్నారు. వీటికి తోడు కేంద్రీయ విద్యాలయం, వంద పడకల ఆసుపత్రి ఆధునీకరణ నందిగామను కొత్త దిశలో నడిపిస్తాయన్నారు.

"ఇవి ఎన్నికల వాగ్దానాలు కావు. నిధులు వచ్చి, పనులు ప్రారంభమై, మీ కళ్ల ముందు రూపుదిద్దుకుంటున్న అభివృద్ధి ఇది" అని స్పష్టం చేశారు.

చైర్మన్ అభ్యర్థి శాఖమూరు వంశీధర్ మాట్లాడుతూ, "సౌమ్య నందిగామ అభివృద్ధి గురించి ఎన్నో కలలు కంటున్నారు.

ఆ కలలన్నిటినీ సాకారం చేయడానికి 32 మంది కూటమి వార్డు సభ్యులతో కలిసి నా వంతు గట్టిగా కృషి చేస్తాను. పార్టీ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను" అన్నారు. ర్యాలీని విజయవంతం చేసిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

"మూడు పార్టీలు ఒక్కటిగా నిలబడితే ఎంత బలమో ఈరోజు నందిగామ చూసింది. ఈ అభివృద్ధి కొనసాగాలంటే చైర్మన్ అభ్యర్థి వంశీధర్ , కూటమి కౌన్సిలర్ అభ్యర్థులందరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించండి" అని ఆమె ప్రజలను కోరారు. నినాదాల్లో ఉత్సాహండ చేతల్లో అభివృద్ధిడ మనసుల్లో గెలుపు నమ్మకం. మూడు పార్టీలదీ ఒకే అడుగు, ఒకే లక్ష్యం: నందిగామ ప్రగతి. ఇదే కూటమి బలం, రేపటి విజయం!





# హనుమకొండ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

**- ప్రకృతిని ఆరాధించే పండుగ.. ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలి,**

: హనుమకొండ జిల్లా ప్రజలకు, అక్కాచెల్లెళ్లకు, పశ్చిమ నియోజకవర్గ ఆడపడుచులందరికీ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు నింపాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ సంతోషంగా, ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆకాంక్షించారు.



## మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ సోదరుడు సురేందర్ మృతి

**- హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తీవ్ర సంతాపం,**

హనుమకొండ జిల్లా నడికుడ మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నగారైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర సురేందర్ అకాల మరణం చెందడం పట్ల హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఈరోజు మృతుడి నివాసానికి చేరుకుని, బుర్ర సురేందర్ గారి భౌతిక



కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొని తోడై నిలిచారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ...

బుర్ర సురేందర్ గౌడ్ గారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, శోకతప్త హృదయంతో ఉన్న వారి కుటుంబ సభ్యులకు పార్టీ తరపున తన గాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మళ్ళా రెడ్డి, సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని మృతునికి నివాళులర్పించారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పరకాల ఏసీపీ సతీష్ బాబు





**- రికార్డులు, కేసు డైరీలు, సీసీటీవీ పనితీరుపై సమీక్ష..**

**- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు,**

వార్షిక తనిఖీల్లో భాగంగా పరకాల ఏసీపీ సతీష్ బాబు శాయంపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు వివిధ రికార్డులు, కేసుల దర్యాప్తునకు సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

**రికార్డుల నిర్వహణపై సమీక్ష** స్టేషన్‌లోని కేసు డైరీ (సీడీ) ఫైల్స్, సీసీటీఎన్ఎస్ (జజుచీూ) రికార్డులు, వివిధ రిజిస్టర్లు, రౌడీషీటర్లకు సంబంధించిన రికార్డులు, సస్పెక్ట్ షీట్లు, ఆన్‌లైన్ డేటా అప్‌డేట్స్‌ను ఏసీపీ సమీక్షించారు. అదేవిధంగా వదిలివేయబడిన వాహనాల వివరాలు, సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించడంతో పాటు పోలీస్ సిబ్బంది కిట్‌లను తనిఖీ చేశారు. కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, పరిపాలనా అంశాలపై తగిన సూచనలు చేశారు.

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**

రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఏసీపీ సతీష్ బాబు హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి**

రాబోయే బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలందరూ సంతోషంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఏసీపీ సూచించారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు

చోటుచేసుకోకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు.

# గులాబీ గూటికి కాంగ్రెస్ నేతలు..

**- కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్,**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి తుమ్మరపల్లి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని, పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పలువురు నాయకులు, యువకులు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వేయి స్తంభాల ఆలయంలో దుర్గాదేవిగా రుద్రేశ్వరి

**- దుర్గాష్టమి వేడుకల్లో శాకాంబరి అలంకరణ.. భక్తులతో కిటకిటలాడిన ఆలయం,**

చారిత్రక ప్రసిద్ధిగాంచిన హనుమకొండలోని శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో శ్రీ రుద్రేశ్వరీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం మధ్యాహ్న సమయంలో వివిధ రకాల కూరగాయలతో శాకాంబరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవాల్లో భాగంగా ప్రాతఃకాల నిత్యాహ్నిక కార్యక్రమాలతో పాటు నవదుర్గార్చనలు, దేవీ అథర్వశీర్ష పారాయణం, సహస్రనామ పారాయణం, లక్ష్మీనారాయణ హృదయ మహావిద్య పారాయణం, దేవీ మహావిద్య పారాయణం, సుందరకాండ పారాయణం నిర్వహించారు.

**కూరగాయలతో శాకాంబరి దేవి అలంకరణ**

కోన శ్రీకర్ దంపతులు సమర్పించిన బెండకాయ, దొండకాయ, కాకరకాయ, టమాటా, వంకాయ, క్యారెట్, పాలకూర, చుక్కకూర, కొత్తిమీర, పుదీనా, సొరకాయ, రాచగుమ్మడి, నిమ్మకాయ తదితర వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని శాకాంబరి దేవిగా అలంకరించారు. ప్రకృతి సమస్త జీవరాశికి ఆహారాన్ని అందించే అమ్మవారి స్వరూపంగా శాకాంబరి దేవిని భక్తులు కొలుస్తారు.దుర్గముడు అనే రాక్షసుడిని అమ్మవారు సంహరించిన రోజుగా అష్టమి తిథిని పురాణాలు పేర్కొంటాయి. అందుకే ఈ పర్వదినాన్ని దుర్గాష్టమిగా జరుపుకుంటారు. ఆదిపరాశక్తి సమస్త సృష్టికి మూలమని, ధర్మాన్ని కాపాడుతూ నడిచేవారికి అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని భక్తుల విశ్వాసం. దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సకల ఐశ్వర్యాలు కలుగుతాయని భక్తులు నమ్ముతారు.మహా చండీయాగం.. పల్లకీ సేవదుర్గాష్టమి సందర్భంగా యాగశాలలో శ్రీ లక్ష్మీ, దుర్గ, సరస్వతీ దేవతలను ఆవాహన చేస్తూ 18 అధ్యాయాలతో మహా చండీయాగాన్ని నిర్వహించారు. అనంతరం సద్దుల బతుకమ్మ పల్లకిలో ప్రతిష్ఠించిన రుద్రేశ్వరీ దేవికి అశ్వవాహనంపై పల్లకీ సేవ నిర్వహించారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలు, వైదిక కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

**అన్నదానం.. సాంస్కృతిక కార్యక్రమాలు**

నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా మహాప్రసాద వితరణ చేపట్టారు. వేలాది మంది భక్తులు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అన్నదాన కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకుడు పులి రజినీకాంత్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు చొల్లేటి కృష్ణమాచారి, గంగపుత్ర సంఘం నాయకుడు గరిగ అశోక్, ఉత్సవ సమితి ఉపాధ్యక్షుడు పల్లం రమేష్, మాడిశెట్టి వరుణ్ తదితరులు పాల్గొని సేవలందించారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు



ఉపేంద్ర శర్మ, గంగు మణికంఠ శర్మ, భరత్ శర్మ వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ఈవో డి. అనిల్ కుమార్ ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# సద్దుల బతుకమ్మను భక్తిశ్రద్ధలతో జరుపుకున్న బిజెపి రాష్ట్ర నాయకురాలు,

**- హంటర్ రోడ్డులోని తన నివాసంలో కుటుంబ సభ్యులు, స్థానిక మహిళలతో కలిసి తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చిన రావు పద్మ రెడ్డి.**

**- తెలంగాణ ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ మరియు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకురాలు.**

**- ప్రకృతిని పూజించే ఏకైక పండుగ బతుకమ్మ అని, గౌరమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్ష.**



తెలంగాణ ప్రజల విశిష్ట సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన "సద్దుల బతుకమ్మ" వేడుకలను బిజెపి రాష్ట్ర నాయకురాలు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కాంటెస్టెడ్ కాండిడేట్ రావు పద్మ రెడ్డి హనుమకొండలోని హంటర్ రోడ్డులో ఉన్న తన నివాసంలో అత్యంత వైభవంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆమె తన కుటుంబ సభ్యులు, స్థానిక అపార్ట్‌మెంట్ వాసులతో కలిసి స్వయంగా తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల సహజసిద్ధమైన పూలతో తీరొక్క బతుకమ్మను పేర్చారు. అనంతరం అపార్ట్మెంట్ మహిళలందరితో కలిసి సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మల చుట్టూ వలయంగా తిరుగుతూ, భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ గౌరమ్మను పూజించారు. రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ "ప్రకృతిని దైవంగా భావించి పూజించే ఏకైక విశిష్ట పండుగ మన బతుకమ్మ. తొమ్మిది రోజుల పాటు సాగిన ఈ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగియడంతో ప్రతి ఇంటా పండుగ శోభ సంతరించుకుంది అని, తెలంగాణ ఆడపడుచులందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలతో తులతూగాలని, ఆ గౌరమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని, అలాగే ప్రజలందరికీ విజయదశమి (దసరా) పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు."ఈ వేడుకల్లో రావు పద్మ రెడ్డి కుటుంబ సభ్యులు, అపార్ట్‌మెంట్ మహిళలు మరియు స్థానిక ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను విజయవంతం చేశారు.

# ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ కూటమి ఘనవిజయం

**- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10 రీజన్లకు గాను 6 చోట్ల గెలుపు,**

**- డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యూనియన్ నేతలు,**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్‌టీయూసీతెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (టిడబ్ల్యూ) కూటమి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఘనవిజయం సాధించింది. జిల్లాలోని మొత్తం 10 రీజన్లకు గాను 6 రీజన్లలో విజయం సాధించి కార్మికుల మద్దతును చాటుకుంది.ఈ విజయాన్ని పురస్కరించుకుని ఐఎన్‌టీయూసీ ఆర్టీసీ యూనియన్ నాయకులు జితేందర్ రెడ్డి, పాషా, రమేష్, వేణు మాధవ్, వేణు గోపాల్, మోహన్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కూర వెంకట్, డీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్ కమిటీ చైర్మన్ మార్క విజయ్ కుమార్ తదితరులు ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

**కార్మికుల నమ్మకానికి నిదర్శనం: ఇనగాల**

ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. దాదాపు పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత జరిగిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులు కాంగ్రెస్ అనుబంధ కూటమికి బ్రహ్మరథం పట్టడం సంతోషకరమన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10 రీజన్లకు గాను 6 రీజన్లలో విజయం సాధించడం కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ సంస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి నూతన యూనియన్ నాయకత్వం కృషి చేయాలని ఆకాంక్షించారు. విజయం సాధించిన కార్మిక నాయకులకు, ఎన్నికల్లో పాల్గొన్న ఆర్టీసీ కార్మికులందరికీ ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



**98 శాతం పోలింగ్‌తో ఎన్నికలు**

దాదాపు పదేళ్ల విరామం తర్వాత అక్టోబర్ 9న బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 98 శాతం పోలింగ్ నమోదైనట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

కార్మికుల హక్కులు, సంక్షేమం, పెండింగ్ సమస్యల పరిష్కారం ప్రధాన అంశాలుగా సాగిన ఈ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీతెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ కూటమి ఉమ్మడి వరంగల్ జిల్లాలో మెజారిటీ రీజన్లను కైవసం చేసుకుంది.

# బతుకమ్మ విగ్రహాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి మండలంలో బతుకమ్మ విగ్రహాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మొగుళ్లపల్లి, చింతలపల్లి, పాత ఇస్సిపేట గ్రామాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే శ్రీ గండ్ర సత్యనారాయణ రావు బతుకమ్మ విగ్రహాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి గ్రామంలో బతుకమ్మ ఘాట్లు, విగ్రహాల ఏర్పాటుకు కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గ ప్రజలకు, మొగుళ్లపల్లి మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. చింతలపల్లి, పాత ఇస్సిపేట గ్రామాలకు రూ.2 లక్షల చొప్పున, మొగుళ్లపల్లి గ్రామంలోని విగ్రహం మరియు సంబంధిత పనులకు రూ.5 లక్షలు కేటాయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ూాజూ చైర్మన్,కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ గండ్ర పద్మ సత్యనారాయణ రావు

**- మహిళలతో కలిసి కోలాటం ఆడి సందడి చేసిన గండ్ర పద్మ..**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలం బుద్ధారం గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారి సతీమణి, గణపురం మండలం మాజీ జెడ్పీటీసీ గండ్ర పద్మ సత్యనారాయణ రావు పాల్గొన్నారు. గ్రామంలో మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, రంగురంగుల పూలతో అలంకరించి ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ వేడుకల్లో గండ్ర పద్మ సత్యనారాయణ రావు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ, కోలాటం ఆడి సందడి చేశారు. మహిళలతో



మమేకమై పండుగ వేడుకల్లో పాల్గొనడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సాంస్కృతిక వైభవానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుతూ, భావితరాలకు మన సంస్కృతిని పరిచయం చేయడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయి.గ్రామీణ ప్రాంతాల్లో బతుకమ్మ పండుగను సామూహికంగా నిర్వహించడం ద్వారా మహిళల్లో ఐక్యత, పరస్పర స్నేహభావం మరింత బలపడుతుందని తెలిపారు. బుద్ధారం గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు మహిళల ఉత్సాహం, సంప్రదాయాల పట్ల వారికున్న అభిమానాన్ని చాటిచెప్పాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com